పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 6 సంచిక: 4 ఏప్రెల్ 2018 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

paighamehidayath.tk

విషయ సూచిక: | ఫెహ్రిస్తే మజామీన్:

ఖుర్ఆన్ సందేశం

సూర ఎ నూర్ 5

హదీస్ సందేశం

సహనం-కృతజ్ఞత 8

ఆదర్శమూర్తి (స)

వ్యతిరేకతకు అవలంబించిన వివిధ ఎత్తుగడలు 12

నియమ నిబంధనలు

వీటి వల్ల వజూ భంగము కాదు 16

ప్రత్యేక వ్యాసాలు

ముస్లిం సమాజంలో పుట్టే ఉపద్రవాలు, ధార్మిక విముఖత 18

ఖుర్ఆన్ ద్వారా ఈసాలే సవాబ్ 22

దర్సే ఖుర్ఆన్

సూర ఎ నూర్ 33

దర్సే హదీస్

సబరో షుక్ర్ 36

దర్సే సీరత్

మహాజ్ ఆరాయీ కే ముఖ్తలిఫ్ అందాజ్ 40

మస్లే మసాయిల్

ఇన్ చీజోఁ సే వజూ నహీ టూట్తా 44

ఖుసూసీ మజామీన్

ఉమ్మత్ మే పైదా హోనే వాలే ఫిత్నోఁ కా బయాన్ 46

ముస్లిం ప్రపంచం

"ముస్లిం యువ జాగరణ పరిషద్" ఆధ్వర్యంలో 150 ముస్లిం స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాల ప్రదర్శన 50

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

ఖుర్ఆన్ సందేశం

సూరా ఎ నూర్

بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

వలకద్ అన్‌జల్‌నా ఇలైకుమ్ ఆయాతిమ్ ముబయ్యినాతివ్ వమసలమ్ మినల్లజీన ఖలౌ మిన్ కబ్లికుమ్ వ మౌయిజతల్ లిల్‌ముత్తకీన్

మేము మీ వద్దకు స్పష్టమైన ఆయతులను, మీకు పూర్వం గతించిన వారి ఉదాహరణలను, భయభక్తులు గల వారి కొరకు ఉపదేశాన్నీ పంపాము.

అల్లాహు నూరుస్సమావాతి వల్ అర్జ్ మసలు నూరిహీ కమిష్కాతిన్ ఫీహా మిస్‌బాహ్ అల్ మిస్‌బాహు ఫీ జుజాజిహ్ అజ్జుజాజతు కఅన్నహా కౌకబున్ దుర్రియ్యుయ్ యూకదు మిన్ షజరతిమ్ ముబారకతిన్ జైతూనతిల్ లాషర్‌కియ్యతివ్ వలా గర్‌బియ్యతిన్ యకాదు జైతుహా యుజీఉ వలౌలమ్ తమ్‌సస్‌హు నార్ నూరున్ అలా నూర్ యహ్‌దిల్లాహు లినూరిహీ మయ్ యషాఉ వ యజ్‌రిబుల్లాహుల్ అమ్‌సాల లిన్నాస్ వల్లాహు బికుల్లి షైఇన్ అలీమ్

అల్లాహ్ ఆకాశాలకూ, భూమికి కాంతి. ఆయన కాంతి ఒక గూటిని పోలి ఉన్నది. ఆ గూటిలో ఒక దీపం ఉంది. ఆ దీపం ఒక గాజు చిమ్నిలో ఉంది. ఆ గాజు చిమ్ని మెరిసే నక్షత్రం మాదిరిగా ఉంది. ఆ దీపం శుభప్రదమైన ఒక జైతూను వృక్షం (నుండి తీసిన) నూనెతో వెలిగించబడుతోంది. ఆ వృక్షం తూర్పుకూ చెందదు, పడమరకూ చెందదు; దాని నూనె - అగ్ని తగలకపోయినా - దానంతట అదే జ్వలిస్తున్నట్లు ఉంది. కాంతిపై కాంతి వుంది. అల్లాహ్ తాను కోరిన వారికి తన కాంతి వైపు మార్గదర్శకత్వం వహిస్తాడు. ప్రజలకు (విషయం అర్థం అవటానికి) ఈ ఉపమానాలను అల్లాహ్ విశదపరుస్తున్నాడు. అల్లాహ్‌కు అన్ని విషయాలు క్షుణ్ణంగా తెలుసు.

ఫీ బుయూతిన్ అజినల్లాహు అన్ తుర్‌ఫఅ వ యుజ్‌కర ఫీహస్‌ముహూ యుసబ్బిహు లహూ ఫీహా బిల్ గుదువ్వి వల్ ఆసాల్

ఏ గృహాల గౌరవ ప్రతిపత్తిని పెంచాలని, మరి వేటిలో తన నామస్మరణ చేయాలని అల్లాహ్ ఆజ్ఞాపించాడో వాటిలో ఉదయం సాయంత్రం అల్లాహ్ పవిత్రతను కొనియాడుతుంటారు.

అల్లాహ్ ఆకాశాలకూ, భూమికి కాంతి...

అల్లాహ్‌యే గనక లేనట్లయితే భూమ్యాకాశాలలో వెలుగు ఉండేది కాదు. భూమ్యాకాశాలలో ఎవరికీ మార్గం లభించేది కాదు. భూమినీ, ఆకాశాలనూ జోతిర్మయం చేసేవాడు ఆ అల్లాహ్‌యే. ఆయన గ్రంథం జోతిర్మయం. ఆయన ప్రవక్త (తన గుణగణాల రీత్యా) ఒక జ్యోతి. ఆ రెండింటి ద్వారా అంధకారంలో కాంతిని పొందగలుగుతున్నాము. ఏవిధంగా ఒక దీపం, ఒక కరెంటు బల్బు ద్వారా మనిషి వెలుగును పొందుతున్నాడో అదేవిధంగా చీకటిమయమైన తన జీవితంలో దైవ గ్రంథం, దైవ ప్రవక్త ద్వారా వెలుగును పొందుతున్నాడు. హదీసు ద్వారా కూడా అల్లాహ్ కాంతి అని విదితమవుతోంది. "సకల స్తోత్రాలు నీకే తగును. భూమ్యాకాశాలకూ, వాటి మధ్యనున్న సమస్తానికీ నీవే కాంతివి" (బుఖారీ, ముస్లిం). కాబట్టి అల్లాహ్ అస్థిత్వం కాంతిమంతం. ఆయన అడ్డుతెర కాంతిమంతం. ఆయన ప్రతి గోచర, అగోచరాల కాంతిని నృష్టించిన వాడు. వాటిని ప్రసాదించేవాడు, వాటి వైపుకు దారి చూపేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే (ఐసరుర్తఫాసీర్).

దానంతట అదే జ్వలిస్తున్నట్లు ఉంది. కాంతిపై కాంతి వుంది....

దైవభక్తి గల విశ్వాసి హృదయం ఎలా జ్యోతిర్మయం అయివుంటుందో చెప్పడానికి ఈ ఉపమానం ఇవ్వబడింది. అతని దేహం ఒక గూటి లాంటిది. అందులో ఉన్న దీపం అంటే అతని హృదయం. దైవంతో గల దృఢ సంబంధం వల్ల ఆ హృదయం దేదీప్యమానంగా ఉంది. స్వత:స్సిద్ధంగా ఉన్న అతని జ్ఞానానికి దైవగ్రంథజ్ఞానం కూడా తోడవటంతో అది మరింత దేదీప్యమానం అవుతుంది. అయితే ఇదంతా దేవుని ఆధీనంలో ఉంది. ఆయన తాను కోరిన వారికే ఈ జ్యోతిని ప్రసాదిస్తాడు.

అల్లాహ్ తాను కోరిన వారికి తన కాంతి వైపు మార్గదర్శకత్వం వహిస్తాడు....

'నూర్' (కాంతి) అంటే విశ్వాసం (ఈమాన్) మరియు ఇస్లాం అని అర్థం. విశాదవస కాంతిని పొందటానికి ఆరాటపడేవారికి అల్లాహ్ దాని వైపు మార్గం చూపుతాడు. దానివల్ల వారికోసం ప్రాపంచిక, పారలౌకిక ద్వారాలు తెరుచుకుంటాయి.

ఈ ఉపమానాలను అల్లాహ్ విశదపరుస్తున్నాడు...

ఈ ఉపమానం ద్వారా అల్లాహ్ సన్మార్గానికి అర్హులు ఎవరో స్పష్టం చేశాడు.

ఏ గృహాల గౌరవ ప్రతిపత్తిని పెంచాలని, మరి వేటిలో తన నామస్మరణ చేయాలని అల్లాహ్ ఆజ్ఞాపించాడో...

ఇంతకముందు చెప్పినట్లు అల్లాహ్ విశ్వాసి (మోమిన్) హృదయాన్ని, ఆ హృదయంలో ఉన్న విశ్వాసాన్ని, సన్మార్గ భాగ్యాన్ని, జ్ఞానాన్ని గాజు చిమ్నీలో వున్న దీపంగా అభివర్ణించాడు. ఆ దీపం స్వచ్ఛమైన, వేలిమి నూనెతో వెలుగొందుతున్నట్లుగా పేర్కొన్నాడు. ఇప్పుడు ఆ దీపం వెలిగే గృహం (మస్జిద్) గురించి చెప్పబడుతోంది.... ఆ పవిత్ర గృహాల గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడించేలా ప్రవర్తించాలనీ, అవి నిత్యం భక్తులతో కళకళలాడుతూ ఉండాలని, ఆ ఆరాధనాలయాలలో అల్లాహ్ నామస్మరణ జరుగుతూ ఉండాలని ఇక్కడ చెప్పబడింది. భూమండలంలో అల్లాహ్‌కు అత్యంత ప్రియమైనవి మస్జిదులు. మస్జిదుల ఉన్నతికి పాటుపడాలి, గౌరవప్రతిపత్తుల్ని కాపాడాలి అంటే అర్థం ఎత్తయిన

కట్టడాలను నిర్మించాలనీ, గొప్ప మీనార్లు ప్రతిష్ఠించాలని, విద్యుద్దీపాలతో అలంకరించాలని కాదు. దీని అసలు భావం ఏమిటంటే ఈ దైవగృహాలను అన్ని రకాల మలినాల నుంచి పవిత్రంగా ఉంచాలి. వ్యర్థ విషయాలు, అనుచితమైన మాటలకు అక్కడ తావు కల్పించరాదు. ప్రాపంచిక స్వలాభాల కోసం, క్రయవిక్రయాల కోసం మస్జిదులను వేదికలుగా మార్చుకోకూడదు. ఎందుకంటే మస్జిదులు దైవారాధన కోసం ఉద్దేశించినవి. అక్కడ దైవారాధన జరగాలి. ధర్మోన్నతికి సంబంధించిన విషయాలు చర్చించాలి. ప్రజలకు ధార్మిక శిక్షణ ఇవ్వాలి. ధార్మిక సమావేశాలు జరపవచ్చు. "మస్జిదులు అల్లాహ్ కొరకు ఉద్దేశించినవి. కనుక వాటిలో అల్లాహ్‌తో పాటు వేరొకరిని మొరపెట్టుకోకండి". (సుర ఎ జిన్: 18) అన్న ఆదేశం ఈ సందర్భంగా గమనించదనినది.

అలాగే మస్జిదులలో సాధ్యమైనంతవరకు నిరాడంబరతను పాటించాలి. పటిష్టమైన కట్టడాలను నిర్మించటంలో తప్పులేదు గాని అర్బాటాలకు, అట్టహాసాలకు మాత్రం ఆస్కారమివ్వకూడదు. మస్జిదులను ఆకాశ హర్మ్యాలుగా, వైభవోపేతమైన ప్రాసాదాలుగా నిర్మించి ఖరీదైన నగిషీలతో ముస్తాబు చేయరాదని తాకీదు చేయబడింది. ఒకవేళ అలాంటి ఆడంబరాలకు పోతే అది ప్రళయదినం సమీపించిందనటానికి ఆనవాలని ఒక హదీసులో ఉంది. (అబూదావూద్)

వాటిలో ఉదయం సాయంత్రం అల్లాహ్ పవిత్రతను కొనియాడుతుంటారు....

అల్లాహ్ పవిత్రతను కొనియాడటమంటే నమాజ్ చేయటమని భావం. 'ఆసాల్' అనేది 'అసీల్' అనే పదానికి బహువచనం. సాయంత్రం అన్న భావంలో ఈ పద ప్రయోగం జరిగింది. విశ్వాసుల హృదయాలు ఈమాన్ మరియు సన్మార్గంతో దేదీప్యమానంగా ఉంటాయి. వారు ఉదయం సాయంత్రం మస్దిదులలో అల్లాహ్ ప్రీతికోసం నమాజులు చేస్తారు. కడుదీనంగా అల్లాహ్‌ను వేడుకుంటారు.

కార్యము చిన్నది
ప్రతిఫలం గొప్పది

హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారి సంతతికి చెందిన నలుగురు బానిసలను విడుదల చేసినంత పుణ్యము కావాలనుకుంటున్నారు? అయితే

లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లాషరీకలహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి ష్షైయిన్ కదీర్

పది సార్లు చదవండి.

(బుఖారీ: కితాబుద్దావాత్)

paighamehidayath.tk

హదీస్ సందేశం

సహనం-కృతజ్ఞత

ఈ ప్రపంచంలో సుఖసంతోషాలూ ఉన్నాయి, దు:ఖాలు, విచారాలు ఉన్నాయి. ఆనందమూ ఉంది, బాధా ఉంది. మాధుర్యమూ ఉంది, చేదూ ఉంది. చల్లదనమూ ఉంది, వేడిమీ ఉంది. సంతుష్టి ఉంది, అసంతుష్టి ఉంది. ప్రశాంతత, అప్రశాంతతలు రెండూ ఉన్నాయి. ఇవన్నీ అల్లాహ్ ఆదేశానుసారం, ఆయన నిర్ణయం మేరకే.

అందుకని అల్లాహ్‌పై విశ్వాసమున్నదాసులు ఏ కష్టాలొచ్చినా, ఏ కడగండ్లు ఎదురైనా కుంగిపోకూడదు. నిరాశచెందకూడదు. ద్విగుణీకృత విశ్వాసంతో వీటికి స్వాగతం పలకాలి. ఇవన్నీ అల్లాహ్ తరఫునే అని మనసులో భావిస్తూ ఆ కరుణామయుడైన అల్లాహ్‌యే వీటినుండి విముక్తిని కలిగిస్తాడని నమ్మాలి.

ఇదేవిధంగా, వారి పరిస్థితులు మెరుగుపడి, వారి కోరికలు ఈడేరుతూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలు ప్రాప్తమైతే ఇదంతా తమ గొప్పదనమఏనని, తమ రెక్కల కష్టార్జిత ఫలితమని భావించరాదు. ఇదంతా నిజానికి అల్లాహ్ అనుగ్రహమని, ఆ కరుణామయుని ప్రసాదితమన్న విశ్వాసం హృదయంలో జనించాలి. ఆయన ఎప్పుడు కోరితే అప్పుడు, తాను ప్రసాదించిన అనుగ్రహాలను లాక్కోగలడు. కాబట్టి ప్రతి అనుగ్రహానికీ అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెల్లించుకోవాలి.

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విషయాలను గురించి రకరకాలుగా బోధించి ప్రోత్సహించారు. ఇది ఇస్లాం ప్రత్యేకత. ఈ బోధనలను ఆచరించడం ద్వారా రెండు ప్రయోజనాలు చేకూరుతాయి. ఒకటేమిటంటే, దాసుడు అనునిత్యం అల్లాహ్‌తో సంబంధం కలిగి ఉంటాడు. రెండవదేమిటంటే, అతనెప్పుడూ కష్టనష్టాలకు కుంగిపోడు. అపజయాలకు, కష్టాలకు తలవంచడు. దు:ఖవిచారాలు, నిరాశ నిస్పృహలు అతడి దరిచేరవు. ఈ విషయాలకు సంబంధించినవే కొన్ని హదీసులు ఇవి:

హజ్రత్ సుహైబ్ రజియల్లాహు అన్హు వారు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ప్రవచనాన్ని ఇలా ఉల్లేఖించారు:

"విశ్వాసి వ్యవహారం చాలా విచిత్రంగా ఉంటుంది. ప్రతి వ్యవహారంలో, ప్రతి స్థితిలో అతనికి శుభమే శుభం. అతనికి శాంతి, సుఖసంతోషాలు కలిగితే అతడు తన ప్రభువుకు (రబ్) కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. ఇది అతని పాలిట శుభాల పంట. ఒకవేళ అతనికి దు:ఖవిచారాలు కలిగినప్పటికీ (ఇది కూడా కారుణ్య ప్రభువైన అల్లాహ్ నిర్ణయమేనని భావించి) అతను సహనం వహిస్తాడు. ఈ సహనం కూడా అతని పాలిట శుభాల పంటే అవ్వతుంది."

(ముస్లిం)

సంగ్రహణం:

ఈ ప్రపంచంలో అందరికీ సుఖశాంతులు, కష్టనష్టాలు వచ్చేవే. కాని ఈ సుఖ దు:ఖాల ద్వారా దైవప్రసన్నత, అల్లాహ్ సామిప్యత పొందే భాగ్యం, అల్లాహ్‌తో విశ్వాస సంబంధాలు నెలకొల్పుకున్న విశ్వాసులకు మాత్రమే ప్రత్యేకం. వీరు శాంతి సంతృప్తులు, ఆనంద సంతోషాల ప్రతి ఘడియలో అల్లాహ్‌కు కృతజ్ఞతలు చెల్లించేవారు. ఎప్పుడైనా వీరు దు:ఖం, విచారాల్లో మునిగిపోతే, జరగరాని సంఘటనలు జరిగి నష్టాలు, బాధలు సంభవిస్తే, వీరు దాస్య ఔన్నత్యానికి ప్రతిరూపాలుగా అనన్య సామాన్యమైన సహనం వహిస్తారు.

సుఖదు:ఖాలు, బాధలు – సంతోషాలు మానవ జీవితంలోని అనివార్యమైన అంశాలు. అందుకని దైవదాసుల హృదయాలు అనునిత్యం సహనం, కృతజ్ఞతలతో నిండి ఉండాలి.

హజ్రత్ అబూ ఉమామా రజియల్లాహు అన్‌హు వారు ఉల్లేఖించిన దాని ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ప్రవచించారు:

"అల్లాహ్ సెలవిస్తున్నాడు: ఓ ఆదం సంతానమా ! (ఓ మానవులారా !) నా ప్రసన్నత కోసం, నేను ప్రసాదించే పుణ్యాన్ని పొందే సంకల్పంతో, దు:ఖ సమయం ఆసన్నం కాగానే సహనం వహించినట్లయితే, నేను స్వర్గం కన్నా తక్కువైనదాన్ని, స్వర్గం తప్ప మరి దేన్నీ నీకు ప్రసాదించడానికి ఇష్టపడను."

(ఇబ్నె మాజహ్)

సంగ్రహణం:

ఒక మనిషికి ఏదైనా బాధ కలిగితే దాని ప్రభావం ప్రారంభంలోనే ఎక్కువగా ఉంటుంది. కొన్నాళ్ళు గడిస్తే ఆ ప్రభావం దానంతట అదే సమసిపోతుంది. అందుకే బాధకలిగిన వెంటనే అల్లాహ్‌ను గుర్తుచేసుకొని, ఆయన ప్రసన్నత, ఆయన పుణ్యఫలంపై నమ్మకంతో వహించే సహనమే అసలు 'సహనం'. అసలు ప్రత్యేక మరియు ప్రాముఖ్యత కూడా దానిదే. అలాంటి సహనానికే పుణ్యం లభిస్తుందన్న హామీ వర్తిస్తుంది. ఆ తరువాత సహజంగా ఏర్పడే సహనానికి అల్లాహ్ దృష్టిలో ఏమాత్రం విలువలేదు.

హజ్రత్ అబూ ఉమామా రజియల్లాహు అన్‌హు వారు ఉల్లేఖించిన ఈ హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అల్లాహ్ తరఫున ఇలా ప్రకటించారు:

విశ్వాని అయిన దానుడు ఏదైనా బాధకలిగినప్పుడు అల్లాహ్ ప్రసన్నత, పుణ్యఫలం పొందే సంకల్పంతో సహనం వహించినట్లయితే, అల్లాహ్ అతనికి తప్పకుండా స్వర్గాన్ని ప్రసాదిస్తాడు. స్వర్గం కాక, లేక స్వర్గం కన్నా తక్కువ స్థాయి కలిగిన ఏ వస్తువూ అతని సహనానికి ప్రతిఫలంగా ఇవ్వడానికి స్వయంగా అల్లాహ్ ఇష్టపడడు. అల్లాహు అక్బర్ ! అది ఎంత గొప్ప కారుణ్యమో ఒకసారి గమనించండి ! అల్లాహ్ స్వయంగా "ఓ ఆదం సంతానమా !" అని మానవుణ్ని నేరుగా సంబోధిస్తూ, నా ఆదేశం (విధిరాత) ప్రకారం నీకేదైనా బాధకలిగినప్పుడు, నా ప్రసన్నత, నా పుణ్యఫలం పొందే సంకల్పంతో, ఆ బాధలను గనక సహనంతో ఆహ్వానిస్తే నేను నీకు స్వర్గాన్ని ఇవ్వడానికంటే తక్కువ దానికి రాజీపడను.

కనుక ఏ దైవదానునికైనా, ఎలాంటి బాధకలిగినా, అతను ఈ హదీసును, కరుణామయుడైన అల్లాహ్ వాగ్దానాన్ని గుర్తుంచుకొని సహనం వహిస్తే, ఇన్‌షాఅల్లాహ్ ఇలాంటి సహనంలో ఒక విధమైన ప్రత్యేక

మధురానుభూతిని పొందవచ్చు. అల్లాహ్ నిస్సందేహంగా స్వర్గాన్ని కూడా ప్రసాదిస్తాడు పరలోకంలో.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ప్రవచనాన్ని హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హుమా వారు ఉల్లేఖిస్తూ, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారని చెప్పారు.

''ఏ దానుడతే ధనప్రాణాల నష్టాల్లో కూరుకుపోయి, వాటిని ఎవరి ముందూ బహిర్గతం చేయకుండా, ప్రజలతో ఫిర్యాదు చేయకుండా ఉంటాడో, అతణ్ణి క్షమించడం అల్లాహ్ బాధ్యత.''
(తబరానీ)

సంగ్రహణం:

'సబ్ర్' (సహనం) యొక్క అత్యున్నత స్థాయి ఏమిటంటే, తన బాధలు, కష్టాలను ఇతరుల ముందు బహిర్గతం చేయకపోవడం, ఇలాంటి సహనవంతులకు ఈ హదీసులో మన్నింపు, క్షమాపణల వాగ్దానం చేయబడింది. దీనిద్వారా ప్రయోజనం పొందే భాగ్యాన్ని అల్లాహ్ అందరికీ ప్రసాదించుగాక !

హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్హు వారు ఇలా ఉల్లేఖించారు:

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కుమార్తె (హజ్రత్ జైనబ్ రజియల్లాహు అన్హా), తన కొడుకు అంతిమ ఘడియల్లో ఉన్నాడని, కాబట్టి మీరు వెంటనే వచ్చేయమని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి కబురు చేశారు.

బీనికి సమాధానంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఆమెకు సలాములు తెలుపుతూ, 'అమ్మా ! అల్లాహ్ ఎవరి నుండి ఏమి తీసుకున్నా అది ఆయనదే. ఎవరికైనా ఏదైనా ఇచ్చినా అదీ ఆయనదే. ప్రతి వస్తువూ అది ఏ స్థితిలో ఉన్నా అది ఆయనదే. (ఎవరికైనా ఇచ్చినా తన వస్తువే ఇస్తాడు, తీసుకున్నా తనదే తీసుకుంటాడు) ప్రతి వస్తువుకు ఆయన తరఫున సమయం, కాలం నిర్ణయమై ఉంది. (ఆ సమయం రాగానే ఆ వస్తువు ఈ ప్రపంచం నుండి లేకుండా వెళ్ళిపోతుంది). కనుక నువ్వు సహనం వహించు. ఈ దుఃఖానికి ప్రతిఫలం, పుణ్యం ఇవ్వమని అల్లాహ్‌నే అర్థించు". అని సందేశం పంపారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కుమార్తె (హజ్రత్ జైనబ్ రజియల్లాహు అన్హా వారు) మళ్ళీ కబురు చేస్తూ, 'ఒట్టేసి చెబుతున్నాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇప్పుడు తప్పకుండా రావాలి' అని చెప్పి పంపారు. వెంటనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అక్కడి నుండి లేచి వెళ్ళారు. ఆయన వెంట ఆయన అనుచరులు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్, హజ్రత్ మాజ్ ఇబ్నె జబల్, హజ్రత్ ఉబై ఇబ్నె కాబ్, హజ్రత్ జైద్ ఇబ్నె సాబిత్ తో పాటు మరికొంత మంది సహాబీలు (రజియల్లాహు అన్హుమ్ అజ్మయీన్) కూడా వెళ్ళారు. అప్పుడా పిల్లవాని ఆయన ఒళ్ళో పెట్టారు. అతని శ్వాస ఆగుతూ ఆగుతూ ఉంది. పిల్లవాని పరిస్థితి చూసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కళ్ళ నుండి కన్నీళ్ళు రాలాయి. ఇది చూసి, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజియల్లాహు అన్హు వారు 'దైవ ప్రవక్తా ! ఇదేమిటి?' అని ప్రశ్నించారు.

అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు 'ఇది కారుణ్య ప్రభావం. దీన్ని అల్లాహ్ ప్రతి మానవుడి హృదయంలో ఉంచాడు. ఎవరి

హృదయంలోనైతే, ఈ కారుణ్య స్వభావం ఉంటుందో వారి పైనే దైవ కారుణ్యం ప్రసరిస్తుంది' అని సెలవిచ్చారు. (ఎవరి హృదయాలు కఠోరంగా ఉంటాయో, కారుణ్య గుణం లేక ఖాళీగా ఉంటాయో వారు దైవకారుణ్యానికి అర్హులు కారు).

(బుఖారీ; ముస్లిం)

సంగ్రహణం:

ఈ హదీసు చివరి భాగం ద్వారా మనకు తెలిసిన విషయం ఏమిటంటే, ఏదైనా బాధ కలిగినప్పుడు హృదయం ప్రభావితం కావడం, కళ్ళ నుండి అశ్రువులు కారడం సహనానికి వ్యతిరేకం కాదు. సహనం అవశ్యకత కేవలం కష్టాలు బాధలను అల్లాహ్ అభీష్టమని విశ్వసిస్తూ, దాన్ని దాస్య ఔన్నత్యంతో ఓర్చుకోవడం, అల్లాహ్ కారుణ్యం ఉజూపట్ల నిరాశ చెందక, సందేహించక ఆయన నొఅఇర్ణయించిన హద్దులకు కట్టుబడి ఉండడం మాత్రమే.

ఇకపోతే, సహజసిద్ధంగా హృదయం ప్రభావితం కావడం, కళ్ళు చెమర్చడం అనేది మనసులోని సున్నితత్వం, కారుణ్య ప్రభావం యొక్క అనివార్య ఫలితం. దీన్ని అల్లాహ్ తన దాసుల నైజంలోనే ఉంచాడు. ఇది అల్లాహ్ ప్రత్యేక అనుగ్రహం కూడా. ఏ హృదయంలోనైతే ఇది ఉండదో అది అల్లాహ్ కారుణ్య దృష్టికి దూరంగా ఉంటుంది. హాజ్రత్ సాద్ బిన్ ఉబాదా రజియల్లాహు అన్హు వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కళ్ళ వెంట అశ్రువులు రాలడం సహనానికి వ్యతిరకం కాదన్న విషయం ఒహుశా ఆయనకు అప్పటి వరకు తెలిసి ఉండక పోవచ్చు. వల్లాహు ఆలము బిస్సవాబ్...

paighamehidayath.tk

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 90 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుం టున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయి చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

మీ సంవత్సరపు చందా మా బ్యాంక్ అకౌంట్‌లో జమచేయగలరు...

మా

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

ఆదర్శమూర్తి సల్లల్లాహు అలైహి వసల్లమ్

వివిధ ఎత్తుగడలు

క్రిందటి సంచికల్లో మక్కాకు చెందిన అవిశ్వాసులు ఇస్లాంను కూపటివ్రేళ్ళతో సహా పీకి పారేయాలనే దురుద్దేశముతో పన్నిన పన్నాగాలు, వివిధ ఎత్తుగడలను మనం చూశాము. చివరకు వారు స్వయాన వారి నోట సాదిక్ (సత్తసంధుడు) అమీన్ (నమ్మకస్తుడు) అని ప్రశంసించబడే దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని సైతం కష్టపెట్టి, రకరకాలుగా హింసించి వారి ఇస్లాం పిలుపును అడ్డుకోవాలని సంకల్పించుకోవడం గురించి తెలుసుకున్నాము. నేటి సంచికలో వారు చేసిన దౌర్జన్యాల నమూనాలు చూడబోతున్నాము...

అబూ లహమ్, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి పొరుగువానిగా ఉంటూనే ఇలా ప్రవర్తిస్తూ ఉండేవాడు. అతని ఇల్లు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఇంటిని ఆనుకునే ఉండేది. అలాగే ఇతర పొరుగువారు కూడా ఆయన్ను ఆయన ఇంటిలో ఉన్నప్పుడు బాధలకు గురిచేస్తూ ఉండేవారు.

ఇబ్నె ఇస్‌హాఖ్ కథనం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ను ఆయన ఇంటిలో బాధించేవారు అబూ లహబ్, హకమ్ ఇబ్నె అబిల్ ఆస్ ఇబ్నె ఉమయ్యా, ఉక్బా ఇబ్నె అబీ ముఅయిత్, అదీ ఇబ్నె హమ్రా సకఫీ, ఇబ్నుల్ అస్దా హుజ్లీలు. వీరంతా ఆయనకు పొరుగున ఉంటున్నవారే. వీరిలో హకమ్ బిన్ అబిల్ ఆస్ తప్ప ఎవ్వడూ ఇస్లాం ధర్మాన్ని స్వీకరించలేదు. వారి హింసల తీరు ఎలా ఉండేదంటే, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ నమాజు చేస్తున్నప్పుడు వారిలో ఎవడో ఒకడు మేక గర్భాశయాన్ని ఆయనపై పడేటట్లు విసరేసేవాడు. పొయ్యిపై పాత్రను ఎక్కించి వారు మేక గర్భాశయాన్ని అందులో పడేటట్లు చేసేవారు. అది వారి వంటకపు ఆచారం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇక చేసేదిలేక ఓ గూడు కట్టుకొని అందులో నిలబడి నమాజు చేస్తూ తనను తాను రక్షించుకునేవారు.

మొత్తానికి ఈ అశుద్ధాన్ని ఆయనపై విసరినప్పుడల్లా ఆయన దాన్ని ఓ కర్రకు తగిలించుకొని బయటకు తెచ్చి గుమ్మంలో నిలబడి, "ఓ అబ్దే మునాఫ్ ! ఇదేనా పొరుగువారు చేసే పని" అని అడిగి దాన్ని పారవేసేవారు.

ఉక్బా బిన్ ముఅయిత్ అయితే హింసాదౌర్జన్యంలో మరీ పెచ్చు పెరిగిపోయేవాడు. సహీ బుఖారీ గ్రంథంలో హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె మస్ఊద్ రజియల్లాహు అన్‌హు వారి ఉల్లేఖనం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు బైతుల్లాహ్ (కాబా గృహం) వద్ద నమాజు చేస్తున్నారు. అబూ జహల్, అతని కొందరు మిత్రులు అక్కడనే కూర్చుని ఉన్నారు. అంతలో కొందరు మరికొందరిని సంబోధిస్తూ,

"ముహమ్మద్ సజ్దా (సాష్టాంగం) చేసినప్పుడు, ఫలానా తెగకు చెందిన ఒంటె పొట్ట పేగుల్ని ఆయన వీపుపై పెట్టడానికి ఎవరు సిద్ధపడతారు?" అని సవాలు విసిరారు. దీనికి ఆ జాతికి చెందిన దురదృష్టవంతుడు – ఉక్బా బిన్ ముఅయిత్ ఆ ఒంటె పొట్ట పేగుల్ని ఎత్తుకు వచ్చి ప్రవక్త నల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు సాష్టాంగపడేంత వరకు ఎదురు చూస్తూ నిలుచున్నాడు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ సాష్టాంగపడగానే ఆ పొట్ట ప్రేగుల్ని ఆయన రెండు గూడల నడుమ పడవేశాడు. ఈ దృశ్యాన్ని చూస్తూ ఉన్న హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె మస్ఊద్ రజియల్లాహు అన్ఉ వారు "నేను ఇదంతా చూస్తూనే ఉన్నాను కాని ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నాను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని రక్షించే బలం నాకుంటే ఎంత బాగుండు !" అని వాపోయారు.

ఆయన కథనం ప్రకారం, ఆ ఒంటె పొట్టప్రేగుల్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిపై పడవేసి వారు పట్టలేని ఆనందంతో ఒకరిపై పకరు పడి నవ్వుకుంటున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అలా సజ్దాలోనే ఉండిపోయారు. తల పైకి ఎత్తలేకపోయారు. చివరికి హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారు వచ్చి ఆ అశుద్ధ పదార్థాన్ని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ వీపుపై నుండి తీసి క్రింద పడవేయడం జరిగింది. అప్పుడుగాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తల పైకి ఎత్తలేకపోయారు. ఆ తరువాత హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారు "ఓ అల్లాహ్ ! ఖురైష్‌ను పట్టుకో (శిక్షించు)" అని మూడుమార్లు శపించారు. ఈ శాపం ఖురైష్‌కు రుచించలేదు. ఎందుకంటే వారి నమ్మకం ప్రకారం, ఈ ప్రదేశం ప్రార్థనలు స్వీకరించబడే ప్రదేశం గనక. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఒక్కొక్కరి పేరు చెబుతూ ఇలా శపించారు: "ఓ అల్లాహ్ ! అబూ జహల్ ను శిక్షించు. ఉత్బా బిన్ రబీఆను, షైబా బిన్ రబీఆను, వలీద్ బిన్ ఉత్బాను, ఉమయ్యా బిన్ ఖల్ఫ్‌ను మరియు ఉత్బా బిన్ అబీ ముఅయిత్‌ను శక్షించు".

ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఏడవ వ్యక్తి పేరు కూడా ఉచ్చరించారుగాని ఉల్లేఖనకర్తకు ఆ పేరు జ్ఞాపకం లేదు. హజ్రత్ ఇబ్నె మస్ఊద్ రజియల్లాహు అన్హు వారు తన ఉల్లేఖనంలో ఇలా చెబుతారు ''నా ప్రాణం ఏ దైవం ఆధీనంలోనైతే ఉందో ఆ దైవం సాక్షి ! మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఎవరెవరి పేర్లనైతే ఆనాడు ఉచ్చరిస్తూ శపించారో వారంతా బద్ర్ యుద్ధంలో బావిలో మృతులుగా పడి ఉండడం చూశాను.

'ఉమయ్యా బిన్ ఖల్ఫ్' దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని చూడగానే దుర్భాషలాడడం పనిగా పెట్టుకున్న వ్యక్తి. అతని గురించే దివ్యగ్రంథంలో ఈ ఆయత్ అవతరించింది 'వైలుల్లికుల్లి హుమజతిల్ లుమజహ్' ప్రజలను దెప్పిపొడవడంలో, పరోక్షంగా వారి లోపాలను ఎంచడంలో ఆసక్తి కవబరిచేవాడు నర్వనాశనమవుతాడు, కన్నుగీటేవాడు. లుమజహ్ అంటే పరోక్షంగా లోపాలను ప్రజల ముందుంచి వారిని అగౌరవంపాలు చేస్తూ బాధించేవాడని అర్థం.

ఉమయ్యా సోదరుడు ఉబై ఇబ్నె ఖల్ఫ్, ఉక్బా బిన్ అబీ ముఅయిత్‌లు ప్రాణస్నేహితులు. ఓసారి ఉక్బా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి దగ్గర కూర్చుని ఆయన చెప్పిన మాటల్ని విన్నాడు. ఈ విషయం ఉబైకి తెలిసింది. అతను

ఉక్బాను గట్టిగా మందలించాడు. అదే కాకుండా వెళ్ళి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ముఖంపై ఉమ్మేసి రమ్మని పురమాయించాడు. చివరికి ఉక్బా, ఉబై చెప్పినట్లుగానే చేసివచ్చాడు. స్వయంగా ఉబై బిన్ ఖల్ఫ్ ఓసారి చీకిపోయిన ఎముకను తెచ్చి నుజ్జునుజ్జుగా చేసి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వైపు గాలిలో ఉదేశాడు.

అక్నస్ ఇబ్నె షురైహ్ సఖఫీ అనేవాడు కూడా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని హింసించే వారిలో ఒకడు. దివ్యఖుర్ఆన్‌లో అతని తొమ్మిది అవలక్షణాలు వివరించడం జరిగింది. దాని ద్వారా అతని ప్రవర్తన ఎలాగుండేదో అర్థమవుతుంది.

వలా తుతిఅ్ కుల్ల హల్లాఫిమ్ మహీన్
హమ్మాజిమ్ మష్షాయిమ్ బనమీమ్
మన్నాయిల్ లిల్ ఖైరి మోతదిన్ అసీమ్
ఉతుల్లిమ్ బాదజాలిక జనీమ్

"చీటికీమాటికీ ఒట్టువేసే నీచుడికి ఎంతమాత్రం లొంగకు. వాడు ఎత్తిపొడుస్తూ ఉంటాడు. చాడీలు చెబుతూ తిరుగుతూ ఉంటాడు. మంచిని నిరోధిస్తూ ఉంటాడు. దౌర్జన్యం చేయడంలోనూ, అత్యాచారం చేయడం లోనూ హద్దులు మీరుతూ ఉంటాడు. పరమ పాతకుడు, మిక్కిలి కృరుడు. ఈ లోపాలన్నిటితోపాటు వాడు హీనజన్ముడు కూడాను". (68: 10-13)

అబూ జహల్ అప్పుడప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు వచ్చి దివ్యఖుర్ఆన్ వింటూ ఉండేవాడు. అయితే అది కేవలం వినడం మట్టుకే. విశ్వసించడంగాని, దాన్ని గౌరవించి భయపడడంగాని చేసేవాడు కాదు. అతను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ను తన సూటిపోటి మాటలతో బాధించేవాడు. దైవమార్గావలంబనను అడ్డుకునేవాడు. పైగా తన నిర్వాకానికి గర్వపడుతూ అక్కడి నుండి వెళ్ళిపోతూ తానేదో ఘనకార్యం చేసినవాడిలా ఫీలయ్యేవాడు. దివ్య ఖుర్ఆన్‌లో ఇతని ఈ ప్రవర్తనను వివరిస్తూ ఈ క్రింది వాక్యాలు అవతరించాయి. "ఫలాసద్దక వలాసల్లా (చివరి వరకు)".

అర్థం:- "కాని అతను సత్యాన్ని నమ్మలేదు. నమాజునూ చేయలేదు. అంతేకాదు తిరస్కరించి ముఖం తిప్పుకున్నాడు. ఆ తరువాత నిక్కుతూ, నీల్గుతూ తన ఇంటి వారి దగ్గరకు వెళ్ళిపోయాడు. ఈ ఖైఖరి నీకు మాత్రమే చెల్లుతుంది ! నీకు మాత్రమే శోభస్తుంది". (75: 31-35)

మొదటి రోజున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని నమాజు చేస్తూ చూసి ఆ రోజు నుండే ఆయన్ను నమాజు చేయకుండా అడ్డుకోనారంభించిన వ్యక్తి అతను. ఓ సారి మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ముఖామే ఇబ్రాహీమ్ (కాబా గృహానికి ఆనుకొని ఉన్న ఓ స్థలం) వద్ద నిలబడి నమాజు చేస్తున్నారు. అతనది చూసి, "ముహమ్మద్ ! నిన్ను నమాజు చేయొద్దని నేను వారించలేదా?" అని అడుగుతూ బెదిరించాడు. దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా అంతే బెదరింపుతో సమాధానం ఇచ్చారు. ఇది చూసి అతను, "ఓ ముహమ్మద్ ! నన్ను బెదిరిస్తున్నావా? చూడు, ఈ మక్కా నగరంలో నా అనుయాయులు పెద్ద సంఖ్యలో ఉన్నారు సుమా" అని బడాయి ప్రకటించగా, అల్లాహ్ దానికి సమాధానంగా ఈ ఖుర్ఆన్ వాక్యాన్ని అవతరింపజేశాడు.

"ఫల్ యద్‌ఉ నాదియహ్"

అర్థం:- "అలానా ! అయితే నీవు నీ అనుయాయి బృందాన్ని పిలుచుకురా (మేమూ శిక్షించే దైవదూతల్ని పిలుస్తాం)."

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అతని మెడ దగ్గర చొక్కాను పట్టుకొని ఊపుతూ, "అవ్‌లా లక ఫఅవ్‌లా సుమ్మ అవ్‌లాలక ఫఅవ్‌లా" అని అన్నారు.

అర్థం:- ఈ వైఖరి నీకు మాత్రమే చెల్లుతుంది ! నీకు మాత్రమే శోభిస్తుంది.

దానికి ఆ దైవవిరోధి, "ఓ ముహమ్మద్ నల్లల్లాహు అలైహి వనల్లమ్ ! నన్ను బెదిరిస్తున్నావా ! దైవ సాక్షి ! నీ దేవుడూ, నీవూ కలసి నన్నేమీ చేయలేరు. నేను ఈ మక్కా నగరానికి ఇరువైపులా ఉన్న రెండు కొండల నడుమ నడిచే వారిలో అందరికంటే గౌరవనీయుణ్ణి సుమా" అని విర్రవీగాడు.

మొత్తానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇంత గద్దించినా అబూ జహల్ మాత్రం తన వైఖరిని వీడలేదు. మరింత చెలరేగిపోయాడు. సహీ ముస్లింలో హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ఇలా ఉంది:

"ఓ రోజు అబూ జహల్ ఖురైష్ సర్దారులను సంబోధిస్తూ "ముహమ్మద్ మీ ముందే తన ముఖానికి మట్టిని పులుముకుంటున్నాడు కదా? (అంటే సజ్దా చేస్తున్నాడని అర్థం. ఇది కక్షతో పలికిన పపదాలు) అని అనగా వారు 'అవును' అని సమాధానమిచ్చారు. దానికి అతను, "లాత్, ఉజ్జాల సాక్షి ! నేను అతణ్ణి (ఈ పరిస్థితిలో) గనక చూస్తే, అతని మెడను కాళ్ళ క్రింద వేసి త్రొక్కేస్తాను, అతని ముఖాన్ని మట్టి పట్టేట్లు నలిపేస్తాను" అని ప్రతిజ్ఞ చేశాడు. ఆ తరువాత అతను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని నమాజు చేస్తూ ఉండగా చూసి ఆయన మెడను త్రొక్కేదామనే ధీమాతో ఆయన వైపుకు కదిలాడు. అయితే, వెంటనే అతను తిరుగుముఖం పట్టి వచ్చేయడం, తన రెండు చేతులతో దేనినుండో రక్షణపొందడానికి ఊపుతున్నట్లుగా అక్కడున్నవారంతా గమనించారు. వారంతా అతణ్ణి ఉద్దేశించి, "ఓ అబుల్ హకం ! నీకేమైంది?" అని అగిగారు. దానికి అతను సమాధానంగా "నాకూ, ఆయనకూ నడుమ ఓ అగ్ని గుండం అడ్డంగా ఉంది. అబ్బో అది ఎంతో భయాన్ని గొలుపుతోంది" అని చెప్పాడు. తరువాత, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ సంఘటనను వివరిస్తూ, "అతనే గనక నా దగ్గరకు వచ్చి ఉంటే దైవదూతలు అతని అవయవాలను ఒక్కొక్కటిగా మాయం చేసేవారే" అని సెలవిచ్చారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఎడల ప్రజల్లో ఉన్న మర్యాద, గౌరవం, అందరిలో కెల్లా ఆయన ప్రత్యేక వక్తిత్వం, ఔన్నత్యం విషయంలో ఎంతమాత్రం సందేహం లేదు. అయినప్పటికీ ఆయనపై ఈ హింసాదౌర్జన్యాలు, ఆగడాలు జరుగుతూనే ఉన్నాయి. మక్కాలో ఆయన అందరికంటే గౌరవనీయుడు. దానికితోడు అబూ తాలిబ్ ఆయనను రక్షణ కవచంగా కాపాడుతూనే ఉన్నా అంత కఠనంగా హింసించడం జరుగుతూనే ఉంది. ఇక సాధారణ ముస్లింలపై జరుగుతున్న ఆగడాలు సరేసరి. ముఖ్యంగా వారిలోని బలహీన వర్గాలకు చెందినవారిపై జరుగుతున్న అత్యాచారాలకు ఇక అడ్డేముంటుంది. అవి మరింత దారుణంగా, భయంకరంగా ఉండేవి. ప్రతి తెగ, ముస్లిములుగా మారిన తనవారిని రకరకాలుగా శిక్షించేది. ఇక తెగ, వంశం ఏదీ లేని అనామకులపై అక్కడి అల్లరిమూకల్ని ఉసిగొల్పి ఖురైషు సర్దారులు ఆనందించేవారు, ఆ ఆగడాలను విని ఎంత కఠిన హృదయుడైనా చలించిపోతాడు. (వివరాలు రమజాన్ తరువాత వచ్చే సంచికలో ఇన్‌షాల్లాహ్)

నియమ నిబంధనలు

వీటి వల్ల వజూ భంగము కాదు

క్రిందటి సంచికలో వజూ వేటి వల్ల భంగమవుతుందో వివరంగా ఆధారాలతో సహా చదువుకున్నాము. కాని సాధారణంగా కొందరు ఈ పది విషయాల మూలంగా కూడా వజూ భంగమైపోతుందేమోనన్న సందేహానికి లోనవుతుంటారు. కాని వీటి వల్ల వజూ భంగము కాదు.

1. రక్తము పైకి కనిపించింది కాని కారలేదు:

రక్తము కేవలం పైకి కనిపించి అది కారకపోతే దాని మూలంగా వజూ భంగము కాదు.

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా తెలిపారు: ఒకటి రెండు చుక్కలతో వజూ అనివార్యము కాదు. రక్తము కారితేనే వజూ అనివార్యమవుతుంది. (దారకుత్నీ)

హజ్రత్ అతా రహ్మతుల్లాహి అలైహ్ గారిని ఒక వ్యక్తి గాయము గిరించి (అనగా అతను గాయం వల్ల మళ్ళీ వజూ చేయాలా లేదా) ప్రశ్నించగా "రక్తం కారితేనే వజూ చేయాలి. గాయం దగ్గర రక్తం కనపడింది కాని కారలేదు అంటే వజూ చేయనక్కరలేదు అని జవాబిచ్చారు. (ముసన్నఫ్ అబ్దుర్రజ్జాఖ్)

2. రక్తము కారకుండానే చర్మము లేదా మాంసము ఊడిపడింది:

కొన్ని సార్లు రక్తము రాకుండానే చర్మము ఎండి ఊడిపోతుంది లేదా ఏదైనా వ్యాధి కరణంగా శరీరము నుండి మాంసము కుళ్ళి ఊడిపడిపోతుంది. అలా జరిగినప్పుడు వజూ భంగము కాదు. ఎందుకంటే ఈ సందర్భంలో రక్తము కారలేదు అలాగే వజూను భంగపరిచే ఏ విషయమూ సంభవించలేదు.

3. చెవి, ముక్కు లేదా పుండు నుండి ఏదైనా కీటకము బైటికి వచ్చింది:

మలమూత్ర విసర్జన మార్గముల నుండి ఏదైనా కీటకము బైటికొస్తే వజూ భంగమవుతుందని మనం క్రిందటి సంచికలో తెలుసుకున్నాము. దానికి ఆధారంగా ఈ అసర్‌ను పేర్కొన్నాము: హజ్రత్ అతా రహ్మతుల్లాహి అలైహ్ ఇలా తెలిపారు: వెనుకటి మార్గము నుండి దూదహ్ వచ్చినా, ముందు మార్గము నుండి పేలు లాంటి పురుగు బైటకు వచ్చినా వజూ చేసుకోవాలి. (బుఖారీ)

ఈ రెండు మార్గాలు కాకుండా ఇంకే మార్గము నుండైనా కీటకము బైటికి వచ్చినప్పుడు వజూ భంగమవుతుందనడానికి ఎటువంటి హదీసు, సహాబీ లేదా తాబయీ ఫత్వా లేనందున పుకహా దీని మూలంగా వజూ భంగము కాదని పేర్కొన్నారు.

4. మర్మాంగాన్ని తాకడం వల్ల:

హజ్రత్ కైస్ ఇబ్నె తల్క్ తమ తండ్రి గారి

నుండి ఉల్లేఖిస్తున్నారు, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరు కాగా ఒక పల్లెవాసి వచ్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని ఈ విధంగా ప్రశించాడు: "ఓ దైవ ప్రవక్తా ! ఒక వ్యక్తి వజూ చేసుకున్న తరువాత తన మర్మాంగాన్ని తాకాడు. మరి అతని గురించి మీ అభిప్రాయమేమిటి? (అతడు మళ్ళీ వజూ చేయాలా లేదా?) దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు: అది కూడా అతని శరీరము లోని ఓ భాగమే కదా...

5. స్త్రీ ని తాకితే వల్ల:

స్త్రీని తాకడం వల్ల వజూ భంగము కాదు. కాని తాకడం వల్ల మజీ వగైరా వస్తే గనక వజూ భంగమైపోతుంది. ఇది గమనించాలి. మజీ రావడం వల్ల వజూ భంగము అవుతుందన్న విషయానికి సంభంధించిన ఆధారాలు క్రిందటి సంచికలో చదువుకున్నాము. ఇక స్త్రీ ని తాకడం వల్ల వజూ భంగము కాదనడానికి ఆధారము: ఉమ్ముల్ ముఁమినీన్ హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా వారు ఇలా తెలిపైరు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఆమెకు ముద్దుపెట్టి మరులా (నమాజ్ కొరకు) వజూ చేసేవారు కారు. (అబూదావూద్)

6. కావ్తేంతే వారితి కావడిం వల్ల:

వాంతి చేసుకుంటే వజూ భంగము అయిపోతుందని క్రిందటి సంచికలో చదివాము. కాని బాగా గుర్తుంచుకోవలసిన విషయము ఏమిటంటే కొంచం వాంతి చేసుకుంటే వజూ భంగము కాదు. ఎక్కువ వాంతి అయితేనే వజూ భంగమవుతుంది. హజ్రత్ హమ్మాద్ రహ్మతుల్లాహి అలైహ్ గారు ఈ విషయానికి సంబంధించి ఇలా అన్నారు: వాంతి కొంచమే అయితే వజూ చేయనక్కరలేదు. ఎక్కువ మోతాదులో అయితేనే మళ్ళీ వజూ చేసుకోవాలి. (ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబహ్; ముస్నఫ్ అబ్దుర్రజ్జాఖ్)

7. తెమడ వల్ల:

వాంతి ఎక్కువ మోతాదులో వస్తే వజూ భంగమవుతుందని తెలుసుకున్నాము. కాని అది తెమడ అయితే అది ఎంత మోతాదులో వచ్చినా దాని కారణంగా వజూ భంగము కాదు. ఇది గమనించాలి.

హజ్రత్ అతా రహ్మతుల్లాహి అలైహ్ ను ఈ విషయమై ప్రశ్నించగా వారు కడుపులో నుండి వచ్చే వాంతి వల్ల వజూ భంగము అవుతుంది కాని తల నుండి లేదా గొంతు నుండి వచ్చే తెమడ వల్ల వజూ భంగము కాదు. (ముసన్నఫ్ అబ్దుర్రజ్జాఖ్)

8. కూర్చొని నిద్రిస్తూ మునుముకు వాలిపోయినా:

9.లుకూ లేదా సజ్దా చేస్తూ నున్నత్ పద్ధతిలోనే ఉండే నిద్రలోకి జారుకున్నా:

10. కుర్చీలో లేదా క్రింది స్థిరంగా కూర్చొని వెనుకకి ఆనుకొని నిద్రించినా:

క్రిందటి సంచికలో పరుండి నిద్రించడం వల్ల జాయింట్లు లూజ్ అయ్యి మనిషికి తన వెనుకటి మార్గముపై ఎలాంటి కంట్రోల్ ఉండదని, దాని మూలంగా తెలియకుండానే అపానవాయువు బైటికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని మేల్కొన్న తరువాత వజూ చేసుకోవాలని ఆదేశించబడిందని తెలుసుకున్నాము. మరి క్రింద లేదా కుర్చీపైన స్థిరంగా కూర్చునప్పుడు అపానవాయువు బైటికొచ్చే అవకాశమే లేదు, అలాగే సున్నత్ పద్ధతి ప్రకారం రకూ లేదా సజ్దా చేస్తూ నిద్రిస్తున్నాడంటే ఇంకా అతడి జాయింట్లు లూజ్ కాలేదని అర్థం. మరి అప్పుడు కూడా అపాన వాయువు బైటికొచ్చే ఆస్కారము లేదు. కాబట్టి వజూ భంగము కాదు.

ప్రత్యేక వ్యాసం

ముస్లిం సమాజంలో పుట్టే

ఊహాగానాలు, ధార్మిక విముఖత

ముహమ్మద్ బిన్ కాబ్ కురజీ కథనం: ఈయన ఇలా అంటున్నారు - హాజ్రత్ అలీ ఇబ్నె అబీ తాలిబ్ రజియల్లాహు అన్హు వారు ఖుద్సా ఇవ్వగా విన్న ఒక వ్యక్తి నాకు ఇలా తెలియజేశారు: మేము (ఒక రోజు) ప్రవక్త మహనీయులు సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారితో కలిసి మస్జిద్‌లో కూర్చుని ఉన్నాము. అంతలో హాజ్రత్ ముసిఅబ్ ఇబ్నె ఉమైర్ రజియల్లాహు అన్హు వారు తన ఒంటిపై కేవలం చినిగిన ఒక దుప్పటి మాత్రమే ఉన్న స్థితిలో అక్కడికి వచ్చారు. ఆ దుప్పటిపై తోలు అతుకులు ఉన్నాయి. ఒకప్పటి (ఇస్లాం స్వీకరించక మునుపు) ఆయన గారి విలాసవంతమైన జీవితాన్ని తలచుకుని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ దుఃఖవదనులయ్యారు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు (మమ్మల్ని ఉద్దేశించి) ఇలా అన్నారు: "సిరిసంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగే రోజులు వచ్చినప్పుడు) మీ పరిస్థితి ఎలా ఉంటుందో (చెప్పండి) ! అప్పుడు మీలోని వారు ఉదయం ఒక జత బట్టలు తొడిగి బయటకు వస్తే, సాయంత్రం మరో జత బట్టలు ధరిస్తారు. (భోజనానికి) వారి ముందు ఒక మాత్ర పెట్టడం, మరో పాత్ర తీయటం జరుగుతూ ఉంటుంది. కాబా గృహంపై గిలాఫ్ వెసినట్లే మీ సమాజం వారు తమ ఇండ్లను ముస్తాబు చేస్తుంటారు. (అక్కడ ఆ సమావేశంలో కూర్చొని ఉన్న కొందరు సహచరులు అడిగారు) 'అయ్యా ! దైవ ప్రవక్తా ! అలాగైతే అప్పుడు మా (ఆర్థిక) పరిస్థితి ఎంతో మెరుగుపడినట్లే - దైవారాధన చేయడానికి మాకు కావలసినంత సౌకర్యం, వెసులుబాటు ఉంటుంది ! తీవ్రంగా శ్రమించవలసిన అగత్యం కూడా ఉండదు కదా !' (సమాధానంగా) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు: "లేదు, సిరిసంపదలతో తులతూగే అప్పటి కాలం కన్నా) ఈనాటి మీ (పేదరికపు) స్థితి ఎంతో నయం".

(తిర్మిజీ)

సంగ్రహణం:

హదీసు ఉల్లేఖకులైన ముహమ్మద్ బిన్ కురజీ ఒక తాబయీ. ఖుర్ఆన్‌లో మంచి పాండిత్యం కలవారు. దైవభీతిపరాయణులు. హాజ్రత్ అలీ రజియల్లాహు అన్హు ఆధారంగా ఈ హదీసును తనకు వినిపించిన వారి పేరును ఈయన ప్రస్తావించలేదు - అయితే ఈయన ఈ ఉల్లేఖనాన్ని అందజేసిన వైనాన్ని బట్టి ఆ ఉల్లేఖకులు విశ్వసనీయులని విదితమవుతూనే ఉంది.

ప్రవక్త సహచరుల దృష్టిలో హాజ్రత్ ముస్అబ్ ఇబ్నె ఉమైర్ రజియల్లాహు అన్హు గారికి గల

విశిష్ట స్థానం గురించి వేరుగా చెప్పనవసరం లేదు. ఆయన ఒక శ్రీమంతుల కుటుంబంలో జన్మించారు. గారాబంగా పెరిగారు. ఇస్లాం స్వీకరించక పూర్వం ఆయన సిరిసంపదలతో తలతూగే వారు. కాని ఇస్లాం స్వీకరించినంతనే ఆయన జీవిత దశ పూర్తిగా మారిపోయింది. అతుకులు వేసిన ముతక దుస్తులు మాత్రమే తొడగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పటి ఆయన సంపన్న స్థితిని జ్ఞాపకం చేసుకున్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కళ్ళు చెమ్మగిల్లాయి. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్‌కు ఏడుపు వచ్చేసింది. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తన సహచరులకు ఒక యదార్థాన్ని ఎరుకపరిచారు. లేమితో బాధపడుతున్న మీరు ఒకనాడు కలిమిని చూస్తారు. మీ జీవితాలు సుసంపన్నం అవుతాయి. మీరు పొద్దున ఒక జత దుస్తులు ధరిస్తే, సాయంత్రం మరో జత వేసుకుంటారు. మీ విస్తరిపై రకరకాల స్వాదిష్టమైన వంటకాలు వడ్డించబడి ఉంటాయి. చెప్పండి ! ఆనాటి మీ స్థితి ఎలా ఉంటుందనుకుంటున్నారు?

దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సహచరులు, మాకు అంతకన్నా కావలసిందేముంది? మేము ఎప్పుడు హాయిగా తింటూ త్రాగుతూ ఉంటాము. కావలసినంత తీరిక దొరుకుతుంది. కాబట్టి మేము ప్రశాంతంగా దైవారాధన చేసుకోగలుగుతాము అని చెప్పారు. దానికి సమాధానంగా మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా అన్నారు: "మీ ఈ ఆలోచన సరైనది కాదు. రాబోయే ఆనాటి భోగభాగ్యాల స్థితికన్నా మీరు అనుభవిస్తున్న ఈ (పేదరికపు) స్థితే ఎంతో మంచిది".

ఆనాడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు చెప్పిన ఈ వాస్తవాన్ని 'ఒక అగోచర విశ్వాసం'గా మాత్రమే నమ్మటం జరిగింది. కాని తరువాతి కాలాల్లో ముస్లిం సముదాయంలో, ముస్లిం రాజ్యాల ఆర్థిక స్థితిగతుల్లో అనూహ్యమయిన మార్పులు వచ్చాయి. నేటి ముస్లిం రాజ్యాలలోనూ దేవుడు పుష్కలమైన జీవన సామాగ్రిని ప్రసాదించి ఉన్నాడు. ఏ లోటూ లేకుండా వారు జీవితం గడుపుతున్నారు. నిశ్చయంగా మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ భవిష్యవాణి ఆయనగారి మహిమలకు, ప్రవక్తాపదవికి ప్రబల తార్కాణం.

హజ్రత్ సాబాన్ రజియల్లాహు అన్హు వారి కథనానుసారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా ప్రవచించారు: "అతి త్వరలోనే (ఒక కాలం రానున్నది. అప్పుడు శత్రు) జాతులు మీకు వ్యతిరేకంగా ఏకమై (మీతో పోరాడేందుకు, మిమ్మల్ని తుడిచిపెట్టేందుకు), ఒండొకరికి పిలుపు ఇచ్చుకుంటాయి. వడ్డించిన భోజనం పై పరస్పరం ఆహ్వానించినట్లే మీకు వ్యతిరేకంగా ఆహ్వానిస్తాయి". 'ఏమిటి, మేము ఆ సమయంలో మరీ అంత అల్ప సంఖ్యలో ఉంటామా!?" అని ఎవరో సందేహపడగా, "(లేదు) అప్పుడు మీరు చాలా ఎక్కువ సంఖ్యలోనే ఉంటారు. కాని మీరు ప్రవాహంలో కొట్టుకువచ్చిన చెత్తాచెదారంలా (విలువలేని వారుగా) ఉంటారు. శత్రువుల గుండెల్లో నుంచి మీ పట్ల గల భయోత్పాతాన్ని అల్లాహ్ తీసివేస్తాడు. (మరోవైపు) మీ హృదయాలలో 'వహ్నా'ను నింపేస్తాడు" అని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ చెప్పారు. 'దైవ ప్రవక్తా ! వహ్నా అంటే ఏమిటి?' అని ఎవరో ప్రశ్నించగా, "ప్రాపంచిక వ్యామోహం, మృత్యువు పట్ల ఏవగింపు" అని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వివరించారు.

(అబూదావూద్; బైహఖీ)

సంగ్రహణం:

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా పలికినప్పుడు వినేవారికి ఇది ఆశ్చర్యం కలిగించి ఉండవచ్చు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తదనంతరం కొన్ని శతాబ్దాల వరకు కూడా ఈ విషయం అనూహ్యంగానే తోచింది. ఎందుకంటే అలనాడు ముస్లింలు శత్రువులకు సింహస్వప్నం మాదిరిగానే ఉండేవారు. కాని కాలక్రమేణా ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. శత్రుజాతుల దృష్టిలో వారు మెత్తని ముద్దలా మారిపోయారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి పలుకులు ముస్లిం సముదాయం విషయంలో ఒక్కసారి కాదు, అనేకసార్లు అక్షర సత్యం అని రుజువు అయ్యాయి. నేటికీ మనం ప్రపంచ పటంలో ఆ దృశ్యాన్ని చూస్తూనే ఉన్నాము. ఈ పతనానికి మూల కారణం; ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ప్రవచించినట్లుగా ముస్లింలలో తిష్ఠవేసిన ప్రాపంచిక వ్యామోహమే. మృత్యువు ప్రస్తావన రాగానే వారి ముఖాలలో అసహనం తొంగి చూస్తుంది. వారి గుండెల్లో వణుకు పుడుతుంది. తత్కారణంగానే శత్రువుల దృష్టికి వారు కారుచవక సరకుగా కనిపిస్తున్నారు. మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ ప్రవచనం కూడా కేవలం భవిష్యవాణి కాదు, ఇది ముస్లిం సముదాయానికి హెచ్చరిక.

హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు వారి కథనం: ప్రవక్త మహనీయులు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లమ్ వారి ప్రవచనం - ''మీలోని మంచివారు మీ పరిపాలకులు అయి ఉన్నప్పుడు, మీలోని ధనికులలో విషయాన్ని ఓపికగా విని, దానధర్మాలు చేసే గుణం ఉన్నప్పుడు, మీ వ్యవహారాలు పరస్పర సలహా సంప్రతింపులతో నిర్ణయమవ్వుతున్నప్పుడు ఈ ధరితి 'వీపు' మీ పాలిట, దాని 'గర్భం' కన్నా మేలైనదిగా ఉంటుంది - (వీరికి భిన్నంగా) మీలోని దౌర్భాగ్యులు మీ పరిపాలకులుగా ఉన్నప్పుడు, మీలోని శ్రీమంతులలో పిసినారితనం, ధనవ్యామోహం తిష్ఠవేసినప్పుడు, మీ వ్యవహారాలు (పరస్పర సలహాలతో పరిష్కారమయ్యే బదులు) మీ ఆడవాళ్ల అభిప్రాయాల ఆధారంగా నడుస్తున్నప్పుడు (అట్టి పరిస్థితిలో) 'భూగర్భం' మీ పాలిట దాని 'వీపు' కన్నా నయమవ్వుతుంది.

(తిర్మిజీ)

సంగ్రహణం:

ముస్లిం సముదాయంలో కొంత కాలం వరకు పరిస్థితి ఆశాజనకంగా ఉంటుందని, దాని పరిపాలకులు అత్యుత్తములై ఉంటారని, ముస్లింలలోని ధనికులలో పేదల గోడును వినే ఓపిక మొండుగా ఉంటుందని, వారు దాన ధర్మాల ద్వారా ప్రజోపయోగ కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడతారని, ముస్లింల వ్యవహారాలు పరస్పర సంప్రతింపులతో నడుస్తాయని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి ముందుగానే సూచించటం జరిగింది. ఈ మూడు సుగుణాలు కలవారు దైవ ప్రసన్నతకు నోచుకుంటారు. తద్వారా వారు గౌరవోన్నతులు పొందుతారు. వారు ఈ ధరిత్రి భుజస్కంధాలపై సగౌరవంగా సంచరిస్తారు. 'శ్రేష్ఠసమాజం' అయిన కారణంగా ఈ లోకానికి వారు మార్గదర్శకులుగా కూడా వర్ధిల్లుతూ ఉంటారు".

దీంతోపాటు దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి ముస్లింల మరో చిత్రపటం కూడా

చూపించబడింది. అది మొదటి స్థితికి పూర్తిగా భిన్నమైనది. అప్పుడు పరిపాలనా పగ్గాలు దుష్టుల, దుర్మార్గుల చేతుల్లో ఉంటాయి. ముస్లింలలోని ధనికులలో దాతృ స్వభావం సన్నగిల్లుతుంది. చెప్పేది వినే ఓపిక కూడా వారిలో నశిస్తుంది. వాటి స్థానాన ధన వ్యామోహం, ధనపూజ చోటు చేసుకుంటుంది. కీలక వ్యవహారాలు పరస్పర సలహా సంప్రతింపులతో నడిపించేబదులు ఆడవారి మనోరథానికి అనుగుణంగా నిర్ధారించబడతాయి – ఇలాంటి అథమ స్థితి ప్రబలినప్పుడు ముస్లిం సముదాయానికి ఈ భూమి అచ్చిరాదు. వారు భూమి వీపుపై సగౌరవంగా సంచరించే అర్హతను కోల్పోయి, భూగర్భంలో కలసిపోతారు.

ఇంతకు ముందు పదే పదే చెప్పినట్లు మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ ప్రవచనం కూడా కేవలం భవిష్యవాణి కాదు, ఇది ముస్లిం సముదాయానికి ఒక తీవ్రమయిన హెచ్చరిక. ముస్లింలు శ్రేష్ఠ సమాజం (ఖైరె ఉమ్మత్)గా రాణించినంత కాలమే వారు ఈ ధరిత్రి భుజస్కంధాలపై సంచరించడానికి, నిర్మాణం చేయడానికి అర్హులు. వారిలో గనక ఈ సుగుణాలు లోపించి, వాటి స్థానంలో చెడుగు ప్రబలితే ఇక భూగర్భమే వారి గతి !!!

ఒక ప్రత్యేక జికర్

విశ్వాసుల మాతృమూర్తి హజ్రత్ జువైరియా రజియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారు:

"ఒకరోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఫజర్ జమాజు చేసి బయటకు వెళ్ళారా. అప్పుడామె నమాజు చేసిన స్థలం లోనే కూర్చొని ఏమో చదువుకుంటున్నారు. చాలాసేపటి తరువాత 'చాష్త్' సమయానికి ఆయన తిగరిగొచ్చారు. హజ్రత్ జువైరియా రజియల్లాహు అన్ఆ అలాగే కూర్చొని దైవ ధ్యానంలో నిమగ్నమై ఉన్నారు. (అది చూసి) దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు "నేను నీ దగ్గర నుండి వెళ్ళినప్పటి నుండీ సరిగ్గా ఇదే స్థితిలో, ఇదేవిధంగా పఠిస్తున్నావా?" అని ఆమెను అడిగారు.

ఆమె "అవును ఓ దైవ ప్రవక్తా !" అని సమాధానమివ్వగా వారు ఇలా అన్నారు:

"నీ దగ్గరి నుండి వెళ్ళిన తరువాత నేను నాలుగు వచనాలు మూడు సార్లు పలికాను. వాటిని ఒకవేళ నువ్వు ఉదయం నుండి పలించిన 'వజీఫా'తో పాటు తూచినట్లయితే వాటి బరువే ఎక్కువ ఉంటుంది"

ఆ వచనాలు ఏమిటంటే....

"సుబ్‌హానల్లాహి వబిహందిహీ, అదద ఖల్‌ఖిహీ, వరిజా నఫ్‌సిహీ వజినత అర్‌షిహీ వ మిదాద కలిమాతిహీ"

(ముస్లిం)

మీ సంవత్సరపు చందా మా అంకౌంట్‌లో డిపాజిట్ చేసేటప్పుడు మా IFSC Code వ్రాయడం మరువకండి. అలాగే డిపాజిట్ చేసిన తరువాత మాకు ఫోన్ చేసి తప్పక తెలుపండి. లేకపోతే డబ్బులు డిపాజిట్ చేసిన వారి వివరాలు మాకు తెలియవు. మా IFSC Code ANDB0000352

ప్రత్యేక వ్యాసం

ఖుర్‌ఆన్ ద్వారా ఈసాలే సవాబ్

క్రిందటి సంచికలో ఈసాలే సవాబ్ అంటే ఏమిటి? అది ధర్మసమ్మతమా కాదా? అన్న విషయంపై ఆధారపూరితమైన వ్యాసాన్ని మీ ముందుంచాము. ఇక నేడు ఖుర్‌ఆన్ పఠనము ద్వారా ఈసాలే సవాబ్ చేయడం గురించి వివరంగా చర్చించబోతున్నాము. నేడు సోషల్ మీడియాపై రకరకాల వీడియోలు దీనికి సంబంధించి వస్తున్నాయి. కొందరు దీన్ని బిద్‌అత్ అంటే కొందరు సున్నత్ లేదా జాయిజ్ అని అంటున్నారు. ఏది కరక్టో ఏది తప్పో తెలియక జనం సతమతమౌతున్నారు. ఈ వ్యాసము ద్వారా ఒక క్లారిటీ వస్తుందని ఆశిస్తున్నాము....

1. మొదటి ఉల్లేఖనం:

అబ్దుర్రహ్మాన్ ఇబ్నె అలా ఇబ్నె జల్లాజ్ (ర.హ్మా) గారు ఇలా అన్నారు: మా నాన్న గారు నాకు వసియ్యత్ చేస్తూ అన్నారు: నేను చనిపోయినప్పుడు నా కోసం లహద్ తయారు చేయండి. మరియు నన్ను లహద్‌లో పెట్టేటప్పుడు "బిస్మిల్లాహి వ అలా మిల్లతి రసూలిల్లాహి" అని అనండి. ఆ తరువాత నా పై మట్టి వేసేయండి. తరువాత నా తల దగ్గర సూర ఎ బఖరా ఆరంభ వచనాలు మరియు అంతిమ వచనాలు పఠించండి. ఎందుకంటే నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఇలా చెబుతుండగా విన్నాను.

హాఫిజ్ హైసమీ (రహ్మ) గారు మజ్మఉజ్ జవాయిద్‌లో ఈ ఉల్లేఖనం గురించి వ్రాస్తూ ఇలా అన్నారు: "ఈ ఉల్లేఖనం యొక్క రిజాల్ (ఉల్లేఖించువారు) అందరూ సికాత్ (నమ్మసఖ్యమైన వారు)".

(మజ్మఉజ్ జవాయిద్: 3/44)

ఈ ఉల్లేఖనము యొక్క ధృడత్వానికి మరో ఆధారము హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (ర.జి) గారి నుండి ఇమామ్ బైహఖీ (ర.హ్మ) గారు ఉల్లేఖించిన ఈ హదీసు.

రెండవ ఉల్లేఖనం:

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ ర.జి గారు ఇలా తెలిపారు దైవ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా చెబుతుండగా నేను విన్నాను: "మీలో ఎవరైనా చనిపోతే అతడ్ని (అతడి మృతదేహాన్ని) అట్టిపెట్టొద్దు. త్వరగా అతడ్ని శ్మశానానికి తీసుకెళ్ళి పూడ్చేయండి. అతడి తల దగ్గర సూర ఎ బఖరా యొక్క ఆరంభ వచనాలు, అతడి కాళ్ళ దగ్గర చివరి వచనాలు పఠించండి.

అల్లామా నీమవీ ఆసారుస్ సునన్ ఫుట్‌నోట్‌లో ఈ ఉల్లేఖనం గురించి ఇలా వ్రాసారు: ఈ ఉల్లేఖనం మౌకూఫ్ అయినప్పటికీ ఇది మర్‌ఫూ క్రిందకే వస్తుంది. ఎందుకంటే ఇది గైర్ ముద్‌రక్ బిర్ రాయ్ (అనగా ఇది తాము సొంతగా

ఆలోచించుకొని చెప్పే మాట కాదు). అందుకే ఇది ప్రామాణికమైనదిగా పరిగణించబడుతుంది.

మూడవ ఉల్లేఖనం:

హజ్రత్ అలీ ర.జి గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: ఎవరైతే శ్మశానం గుండా పోతూ "ఖుల్ హువల్లాహు అహద్" 11 సార్లు చదివి దాని పుణ్యాన్ని మృతులకు బహుకరిస్తాడో అతడికి ఆ శ్మశానంలో ఎంతమంది మృతులైతే ఉంటారో అంత పుణ్యం అతడికి లభిస్తుంది. దీన్ని అబూ ముహమ్మద్ సమర్కంబీ రహ్మ గారు "కుల్ హువల్లాహు అహద్" సూరా యొక్క ఘనతలలో పేర్కొన్నారు.

(కంజుల్ ఉమ్మాల్: 8/100; ఏలాఉస్ సునన్: 8/211)

నాల్గవ ఉల్లేఖనం:

హజ్రత్ అబూ హురైరహ్ ర.జి గారి కథనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా తెలిపారు: ఎవరైతే శ్మశానానికి వెళ్ళి సూర ఎ ఫాతెహా, ఖుల్ హువల్లాహు అహద్, అల్‌హాకు ముత్తకాసుర్ చదివి "ఓ అల్లాహ్ ! నేను ఏదైతే నీ వాక్కును చదివానో దాని పుణ్యాన్ని ఈ శ్మశానము లోని విశ్వాసులకు బహుకరించాను" అని అంటాడో వారందరూ అల్లాహ్ వద్ద అతడి కొరకు సిఫారసు చేస్తారు. దీన్ని అబుల్ ఖాసిమ్ సాద్ ఇబ్నె అలీ జంజానీ (రహ్మ) గారు ఫవాయిద్ అను తన పుస్తకంలో ఉల్లేఖించారు.

(షర్‌హుస్ సుదూర్: 123; ఏలాఉస్ సునన్: 8/211)

ఐదవ ఉల్లేఖనం:

హజ్రత్ అనస్ ర.జి గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: ఎవరైతే శ్మశానానికి వెళ్ళి సూర ఎ యాసీన్ పఠిస్తాడో అల్లాహ్ తఆలా ఆ శ్మశానములోని మృతుల నుండి అజాబ్ (దండన)ను తొలగిస్తారు. ఆ శ్మశానములో ఎంత మంది సమాధిచేయబడ్డారో అతడికి అన్ని పుణ్యాలు ప్రసాదిస్తారు. దీన్ని అల్లామా అబ్దుల్ అజీజ్ ఖల్లాల్ (ర.హ్మ) గారు తమ సనదుతో ఉల్లేఖించారు.

(ఏలాఉస్ సునన్: 8/211)

దివ్య ఖుర్‌ఆన్ ను పఠించి మృతులకు దాని పుణ్యాన్ని బహుకరించడానికి సంబంధించి ఈ 5 ఉల్లేఖనాలు ఉన్నాయి. వీటిలోని చివరి మూడు ఉల్లేఖనాల గురించి ఇమామ్ సుయూతీ (ర.హ్మ) గారు ఇలా అన్నారు: ఇవి జయీఫ్ అయినప్పటికీ వీటన్నిటి సమూహము ద్వారా దీనికి మూలము అంటూ ఉంది అని తెలుస్తోంది.

(ఏలాఉస్ సునన్: 8/211)

అనగా ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో ఇటువంటి ఉల్లేఖనాలు ఉండడం వల్ల వాటిలో నిశ్చయంగా ధృడత్వము వచ్చింది. మరియు ఈ ఉల్లేఖనాలు ప్రామాణికమైనవిగా అయిపోయాయి. కాసేపటి కోసం ఈ ఉల్లేఖనాలన్నిటినీ జయీఫ్ అనే అనుకున్నా ఈ ఉల్లేఖనాల ఆధారంగా ఈసాలే సవాబ్‌ను రుజువు చేయవచ్చు. ఎందుకంటే ఈసాలే సవాబ్ కేవలం ఓ ముస్తహబ్ (అభిలషణీయమైన) కార్యము మాత్రమే. మరి ముస్తహబ్ కార్యము పై అమలు చేయడానికి జయీఫ్ హదీసు ఉన్నా చాలు. అల్లామా ఇబ్నుల్ హుమ్మామ్ (ర.హ్మ) గారు ఫత్‌హుల్ ఖదీర్ యొక్క కితాబుల్ జనాయిజ్‌లో పేర్కొన్నట్లు "ముహద్దిసీన్‌ల ప్రమాణాల ప్రకారం జయీఫ్ హదీసు ఆధారంగా ఒక ముస్తహబ్ కార్యము నిరూపితమవుతుంది. కాని దానికి షరతు

ఏమిటంటే ఆ హదీసు చాలా ఎక్కువ జయీఫు కాకూడదు.

(తర్తీబుల్ మసాయిల్: 105)

ఇదే కాకుండా ముహద్దిసీన్‌ల మరో నియమము ఏమిటంటే ఒక జయీఫ్ హదీసు పలు సనదులతో ఉల్లేఖించబడినట్లయితే అది హసన్ శ్రేణికి చేరుకుంటుంది. ఈ హదీసు కూడా పలు సనదుల ద్వారా ఉల్లేఖించబడింది. కాబట్టి ఇది కూడా హసన్ శ్రేణికి చేరిపోయింది.

అలాగే ఒక జయీఫ్ హదీసుకు వ్యతిరేకంగా ఒక పఠిష్టమైన హదీసు ఉన్నప్పుడు మాత్రమే జయీఫ్ హదీసును ఆధారంగా తీసుకోలేరు. మరి ఇక్కడ ఈసాలే సవాబ్‌ను తిరస్కరిస్తూ ముందు నుంచి ఎటువంటి ఉల్లేఖనమూ లేదు. అంచేత ఈ ఉల్లేఖనాలను ఆధారంగా తీసుకోవడం నియమాల అనుసారంగా ఒప్పే/సబబే అవుతుంది.

అహ్లె సున్నత్ వల్ జమాఅత్ యొక్క అఖీదా (విశ్వాసము)

ఈ విషయంలో జుమ్‌హూర్ అహ్లె సున్నత్ వల్ జమాఅత్ వారి విశ్వాసము ఏమిటంటే అన్ని రకాల ధన, శారీరక ఆరాధనల పుణ్యము (ఆ ఆరాధనలు నఫిల్ అయి ఉండాలి సుమా) మృతులకు బహుకరించవచ్చు. కాని హాజ్రత్ ఇమామ్ షాఫయీ (రహ్మ) మరియు ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (ర.హ్మ) వారి అభిప్రాయము ఏమిటంటే శారీరక ఆరాధనల పుణ్యము మృతులకు చేరదు. కేవలం దుఆ మరియు దానధర్మాల పూణ్యమే చేరుతుంది. కాని హాఫిజ్ సుయూతీ (రహ్మ) గారు ఇలా వ్రాస్తున్నారు: ఇమామ్ షాఫయీ (రహ్మ) గారి మస్లక్ కు చెందిన ఇతర పరిశోధకులు స్వయంగా వారి ఇమామ్ యొక్క పరిశోధనను వ్యతిరేకిస్తూ అన్ని రకాల ధనిక, శారీరక నఫిల్ ఆరాధనల పుణ్యము మృతునికి చేర్చవచ్చు అని అంగీకరించారు.

(దీని ఆధారం ముందే పేర్కొనబడింది)

సహీ ముస్లిం గ్రంథ విశ్లేషకులు ఇమామ్ నవవీ షాఫయీ (రహ్మ) గారి పరిశోధన:

ఏమైనప్పటికీ దివ్య ఖుర్‌ఆన్ పారాయణం ద్వారా ఈసాలే సవాబ్ చేసే విషయంలో ఇమామ్ షాఫయీ (రహ్మ) గారి నుండి ఉల్లేఖించబడిన మష్‌హూర్ (ప్రసిద్ధిగాంచిన) ఫత్వా "దాని పుణ్యము మృతునికి చేరదు" అన్నదే. అయినప్పటికీ కొందరు షాఫయీ విద్వాంసులు (ఇమామ్ షాఫయీ గారి ఈ అభిప్రాయాముతో ఏకీభవించక ఈసాలే సవాబ్ మృతునికి చేరుతుందని అంటున్నారు. మరియు విద్వాంసుల ఓ పెద్ద సముదాయము యొక్క పరిశోధన ఏమిటంటే అన్ని ఆదాధనలు, ఉపవాసాలు, నమాజులు, దివ్య ఖుర్‌ఆన్ పారాయణం యొక్క పుణ్యము మృతునికి చేరుతుంది.

(షరహు ముకద్దమతుల్ ముస్లిం: 1/80)

ఇమామ్ నవవీ షాఫయీ (ర.హ్మ) గారే తమ పుస్తకము షరహ్ ముహజ్జబ్ లో ఈ విధంగా వ్రాస్తున్నారు: సమాధిని దర్శించే వారి కొరకు ముస్తహబ్ ఏమిటంటే సాధ్యమైనంత వరకు ఖుర్‌ఆన్ పఠించి సమాధి చేయబడ్డవారి కొరకు ప్రార్థించాలి. ఇమామ్ షాఫయీ (ర.హ్మ) గారు దీన్ని స్పష్టం చేశారు. మరియు దీనిపై మా మజ్‌హబ్ వారంతా ఏకీభవించారు.

(అల్ మజ్‌మూ షర్‌హుల్ ముహజ్జబ్: 5/311)

అదే విధంగా ఇమామ్ నవవీ షాఫయీ (ర.హ్మ) గారు "కితాబుల్ అజ్‌కార్" లో వ్రాస్తున్నారు: "సమాధి చేసిన తరువాత ఒక ఒంటెని జుబాహ్ చేసి దాని మాంసాన్ని పంచిపెట్టేందుకు ఎంత సమయము పడుతుందో అంత సమయము సమాధి వద్ద కూర్చొని ఉండడం ముస్తహబ్.

మరియు (సమాధి వద్ద) కూర్చున్నవారు దివ్య ఖుర్ఆన్ పారాయణము, మృతుని కొరకు ప్రార్థనలో లీనమై ఉండాలి.

(అల్ అజ్కార్: 147)

అలాగే ఇదే పుస్తకము లోని 152వ పేజీలో వ్రాస్తున్నారు: సమాధిని దర్శించే వారు ఖుర్ఆన్ పారాయణం మరియు జిక్ర్ ఎక్కువగా చేయడం మరియు ఆ సమాధిలోని వ్యక్తితో పాటు మృతులందరి కొరకు మరియు ముస్లింల కొరకు కూడా దుఆ చేయుడం ముస్తహబ్ (అభిలషణీయమైన కార్యం).

(అల్ అజ్కార్: 152)

పూడ్చిపెట్టిన తరువాత సమాధి వద్ద నిలబడి సూర ఎ బఖరా యొక్క మొదటి మరియు చివరి భాగాలను పఠించడం ముస్తహబ్ అని ఇబ్నె ఉమర్ (ర.జి) గారు తెలిపినట్లు ఇమామ్ బైహఖీ (రహ్మ) గారు హసన్ శ్రేణికి చెందిన సనదుతో ఉల్లేఖించిన హదీసు ఆధారముగా "సమాధి దగ్గర దివ్య ఖుర్ఆన్ యొక్క కొంత భాగాన్ని పఠించడం ముస్తహబ్ (అభిలషణీయమైన కార్యము), ఒకవేళ పూర్తి ఖుర్ఆన్ పఠిస్తే ఇంకా మంచిది" అని ఇమామ్ షాఫయీ (రహ్మ) మరియు వారి అనుచరులు అన్నారు.

(అల్ అజ్కార్: 147)

ఇమామ్ నవవీ షాఫయీ రహ్మ గారు స్పష్టం చేసిన ఈ విషయాల ద్వారా ఇమామ్ షాఫయీ మరియు వారి ఫిఖాను అనుసరించువారు స్వయంగా దివ్య ఖుర్ఆన్ ద్వారా ఈసాలే సవాబ్ (చేయవచ్చని) స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇక ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ (రహ్మ) గారి నుండి ఏదైతే ఈసాలే సవాబ్ బిద్అత్ అని ఉల్లేఖించబడిందో మరి దాని గురించి తెలుసుకోవలసిన విషయము ఏమిటంటే స్వయంగా ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ రహ్మ గారు తమ మాటను వెనక్కి తీసుకున్నట్లు ఆధారాలు ఉన్నాయి. ఇహ్యాఉల్ ఉలూమ్ లో ఇమామ్ గజాలీ (రహ్మ) గారు కూడా దీన్ని స్పష్టం చేశారు.

ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ గారు తమ మస్లక్‌ను మార్చుకోవడం

అలీ ఇబ్నె మూసా (రహ్మ) గారి నుండి ఇలా ఉల్లేఖించబడింది, వారు అంటున్నారు: నేను ఓ జనాజాలో ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ గారితో పాటు ఉన్నాను. మరియు ముహమ్మద్ ఇబ్నె కుదామా అల్ జౌహరీ (రహ్మ) గారు కూడా మాతో ఉన్నారు. మృతుడిని పూడ్చిపెట్టగానే ఓ అంధుడు వచ్చి సమాధి వద్ద నిలబడి ఖుర్ఆన్ పఠించడం ఆరంభించాడు. ఇమామ్ అహ్మద్ (రహ్మ) గారు ఆ వ్యక్తిని సంబోధిస్తూ "ఓ ఫులానా ! సమాధి వద్ద ఖుర్ఆన్ పఠించడం బిద్ఆత్" అని అన్నారు. ఆ తరువాత మేము శ్మశానము నుండి బైటికి వచ్చిన తరువాత ముహమ్మద్ ఇబ్నె కుదామా (రహ్మ) గారు ఇమామ్ అహ్మద్ (రహ్మ) గారితో ఇలా దర్యాప్తు చేశారు: ఓ అబూ అబ్దుల్లాహ్ ! ముబష్షిర్ బిన్ ఇస్మాయీల్ హలబీ (రహ్మ) గారి గురించి మీ అభిప్రాయము ఏమిటి? ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ (రహ్మ) గారు అతడు సిఖా (నమ్మసఖ్యమైన వాడు) అని సమాధానమిచ్చారు. ఆ తరువాత ముహమ్మద్ ఇబ్నె కుదామా (రహ్మ) గారు "మీరు ముబష్షిర్ బిన్ ఇస్మాయీల్ నుండి ఏదైనా హదీసును తీసుకున్నారా?" అని ప్రశ్నించారు. దానికి ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ (రహ్మ) గారు అవును తీసుకున్నాను అని అన్నారు. అప్పుడు ముహమ్మద్ బిన్ కుదామా అల్ జౌహరీ (రహ్మ) గారు ఇలా అన్నారు: నాకు ముబష్షిర్ బిన్ ఇస్మాయీల్ హలబీ రహ్మ గారు తెలిపారు, వారికి అబ్దుర్రహ్మాన్ ఇబ్నుల్

అలా ఇబ్‌నుల్ జల్లాజ్ (రహ్మ) గారు తెలిపారు వారి తండ్రి (చనిపోతూ) వారిని సమాధిచేసిన తరువాత వారి తలవైపు నిలబడి సూర ఎ బఖరా యొక్క మొదటి మరియు చివరి భాగము పఠించమని వసియ్యత్ చేశారు. ఆ తరువాత వారు ఇలా అన్నారు: "నేను ఇబ్నె ఉమర్ ర.జి గారిని ఇలాగే వసియ్యత్ చేస్తుండగా విన్నాను". ఇది విన్న వెంటనే ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ (రహ్మ) గారు ముహమ్మద్ బిన్ కుదామా అల్ జౌహరీ (రహ్మ) గారితో ఇలా అన్నారు: నేను ఏ అంధుడినైతే సమాధి వద్ద ఖురాన్ పఠిస్తుంటే ఆపానో మీరు అతడి వద్దకు వెళ్ళి సమాధి వద్ద ఖుర్ఆన్ పఠించమని చెప్పండి".

అలాగే హాజ్రత్ ముహమ్మద్ ఇబ్నె మర్వజీ (రహ్మ) గారు ఇలా తెలిపారు: మీరు శ్మశానానికి వెళ్ళినప్పుడు సూర ఎ ఫాతెహా, ఖుల్ హువల్లాహు అహద్ మరియు ముఅవ్వజతైన్ పఠించి దాని పుణ్యాన్ని శ్మశానములోని మృతులందరికీ బహుకరించండి. ఎందుకంటే ఇలా చేయడం వల్ల దాని పుణ్యం వారికి చేరుతుంది అని ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ (రహ్మ) గారు చెబుతుండగా నేను విన్నాను.

(అల్ ఇహ్‌యా: 231)

ఈ వివరణ ద్వారా, "సమాధి చేసిన తరువాత సమాధి తలవైపు నిలబడి లేదా సమాధిని దర్శించేటప్పుడు, దివ్య ఖుర్ఆన్‌ను పఠించి మృతుని ఆత్మకు దాని పుణ్యాన్ని అందించవచ్చు" అని బాగా అర్థమయింది.

ఇప్పుడు మరి కొందరు ముహద్దిసీన్ మరియు పుకహాల పరిశోధనలు ఉటంకించబడతాయి:

అల్లామా షౌకానీ (రహ్మ) గారి పరిశోధన:

అల్లామా షౌకానీ (రహ్మ) గారు నైలుల్ అవ్‌తార్‌లో వ్రాస్తున్నారు:

మరియు సూర ఎ యాసీన్ పఠించడం యొక్క పుణ్యము కూడా మృతునికి లభిస్తుంది. సంతానము తరుపు నుండి కూడా, ఇతరుల తరుపు నుండి కూడా. ఎందుకంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: "మీరు మీ మృతులపై సూర ఎ యాసీన్ ను పఠించండి". మరియు దుఆ యొక్క లాభము కూడా మృతునికి కలుగుతుంది. అది అతడి సంతానము చేసినా, ఇతరులు చేసినా. ఇది కూడా హదీసు నుండి రుజువైంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తెలిపారు: "మీ సోదరుడి కొరకు మగ్‌ఫిరత్ (పాపక్షమాపణ)ను కోరుకోండి. మరియు స్థిరత్వానికై ప్రార్థించండి". మరియు అల్లాహ్ తఆలా యొక్క ఈ వచనము "వల్లజీన జాఊ మిమ్ బాదిహిమ్" ఆధారంగా కూడా ఇది రుజువు అవుతుంది. మరియు సంతానము తమ తల్లిదండ్రుల కొరకు ఏ ఏ పుణ్యకార్యాలు చేసినా వాటన్నిటి పుణ్యము తల్లిదండ్రులకు చేరుతుంది. ఎందుకంటే "మానవుడి సంతానము అతడి సయీ (కృషి) లోని ఒక భాగము" అని హదీసులో పేర్కొనబడింది.

(నైలుల్ అవ్‌తార్: 3/335)

పూడ్చిపెట్టిన తరువాత దుఆ కాకుండా తల్‌కీన్ చేయడం (అనగా ఖుర్ఆన్ వరించి బహుకరించడం) ఇది ఒక వేరే విషయం. ఇది ముస్తహబ్. చాలా మంది షవాఫీల ప్రకారము మరియు మనవాళ్ళలో కొందరి నుండి కూడా ఇది ముస్తహబ్ అనే ఉల్లేఖించబడింది. మరియు దీనికి సంబంధించి ఒక హదీసు కూడా ఉంది. అది హాజ్రత్ అబూ ఉమామా ర.జి గారిచే ఉల్లేఖించబడింది. అల్లామా సుయూతీ రహ్మ గారు "జమ్‌ఉల్ జవామె"లో తబ్‌రానీ, అన్ నజ్జార్, ఇబ్నె అసాకిర్ మరియు దైలమీల నుండి దీన్ని పేర్కొన్నారు. అలాగే అల్లామా తీబీ రహ్మ గారు

"పూడ్చిపెట్టిన తరువాత సమాధి (లోని మృతుని) తల వైపు నిలబడి సూర ఎ బఖరా యొక్క మొదటి, చివరి భాగాలను పఠించడం ముస్తహబ్" అని సుననే బైహఖీ నుండి నకలు చేశారు. అలాగే ఈ కార్యము ముస్తహబ్ అని నేను స్వయంగా కొంత మంది విద్వాంసుల నుండి విన్నాను.

(లమ్ఆతుత్ తన్కీహ్ షర్హు మిష్కాతుల్ మసాబీహ్: 1/200)

ముల్లా అలీ ఖారీ (హనఫీ) రహ్మ గారి పరిశోధన:

ముల్లా అలీ ఖారీ రహ్మ గారు మిర్కాత్ షరహ్ మిష్కాత్ తో వ్రాస్తున్నారు:

హజ్రత్ అబూ దర్దా ర.జి ఉల్లేఖనం ప్రకారం "ఏ మృతుని తల వద్ద సూర ఎ యాసీన్ పఠించబడునో అల్లాహ్ తఆలా అతడి వ్యవహారాన్ని సులభం చేస్తారు" అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తెలిపినట్లు ఇబ్నె అబీ షైబహ్, నసాయీ, హాకిమ్ మరియు ఇబ్నె హిబ్బాన్‌లు ఉల్లేఖించారు. అలాగే ఇబ్నె అబిద్ దునియా మరియు దైలమీలు కూడా దీన్ని ఉటంకించారు.

ఈ హదీసు గురించి ఇబ్నె హిబ్బాన్ రహ్మ గారు ఏమన్నారంటే "(మృతుని తల వద్ద అంటే) మృత్యువుకు చేరువలో ఉన్న వ్యక్తి (తల వద్ద)" అని అర్థము. తరువాత వచ్చిన మరి కొందరు పరిశోధకులు ఈ హదీసు యొక్క బాహ్యము ఆధారముగా సూర ఎ యాసీన్ చనిపోయిన తరువాత అతడి దుస్తుల్లో ఉన్నప్పుడే పఠించబడును అని అన్నారు. మరియు విద్వాంసుల ఓ బృందము సూర ఎ యాసీన్ మృతునిపై అతడి సమాధి వద్ద పఠించబడునని అభిప్రాయపడ్డారు. మరియు ఈ చివరి అర్థము యొక్క తాయీదు హజ్రత్ ఇబ్నె అదీ రహ్మ మొదలైన వారి ఉల్లేఖనం ద్వారా అవుతుంది. అందులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా అన్నారు: "ఎవరైతే తమ తల్లిదండ్రులు లేక వారిలో ఒకరి సమాధి వద్ద సూర ఎ యాసీన్ పఠిస్తాడో సూర ఎ యాసీన్ యొక్క ప్రతీ అక్షరానికి బదులు అతడి పాపాలు క్షమించబడతాయి."

(మిర్ఖాత్ షరహ్ మిష్కాత్: 4/16)

హనఫీ విద్వాంసుల పరిశోధనలు

ఫతావా ఆలంగీరీ లో ఉంది:

ఈ విషయంలో ఒక నియమము తెలుపబడింది. అదేమిటంటే తమ సత్కార్యము యొక్క ప్రతిఫలము ఇతరులకు అర్పించడం ధర్మసమ్మతమైన కార్యము. ఆ సత్కార్యము నమాజు అయినా, ఉపవాసము అయినా, దానము అయినా లేదా ఇంకే ఇతర ఆరాధన అయినా. ఉదాహరణకు హజ్, ఖుర్ఆన్ పారాయణం, దైవ ధ్యానం, ప్రవక్తల, అమరుల, ధర్మజ్ఞుల, పుణ్యాత్ముల సమాధులను దర్శించడం, మృతులకు కఫన్ తొడగించడం వగైరా ఏ సత్కార్యము యొక్క పుణ్యము అయినా అందించవచ్చు.

(ఫతావా ఆలమ్‌గీర్: 4/16)

కితాబుల్ బసాయిర్‌లో ఇలా ఉంది:

దీని సరైన వాస్తవికత ఏమిటంటే ఒక వ్యక్తి దివ్య ఖుర్ఆన్ పారాయణం చేశాడు లేక దైవ ధ్యానము చేశాడు లేదా నమాజు చేశాడు. ఇప్పుడు దాని పుణ్యాన్ని బ్రతికున్న వారికైనా లేక చనిపోయిన వారికైనా బహూకరించవచ్చు. ఎందుకంటే మనిషికి తన సత్కార్యము యొక్క పుణ్యము ఇతరులకు అందించే పూర్తి హక్కు ఉంది. అది బ్రతికున్న వాడికి అందించినా లేక చనిపోయినవాడికి అందించినా, ముందు నుంచే దాని ప్రతిఫలాన్ని ఇతరులకు అందించాలనే సంకల్పముతో చేసినా లేక ముందు తమ కొరకు

చేసుకుని ఆ తరువాత దాని పుణ్యాన్ని ఇతరులకు అందించాలని సంకల్పించుకున్నా.

అహ్లే సున్నత్ వల్ జమాఅత్ వద్ద ఈ విధానాలు అన్ని ధర్మసమ్మతమైనవే. ఇక "ఎవ్వరూ వేరే వ్యక్తి తరుపు నుండి నమాజు చేయకూడదు, ఉపవాసము ఉండకూడదు" అని ఏదైతే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి హదీసులో ఉందో అది విశ్వాస విధుల బాధ్యత నుండి, ఆచరణ నుండి తప్పించుకుని, వాటిని స్వయంగా పూర్తిచేయకుండా ఇతరుల చేత పూర్తి చేయించుకోవాలని అనుకునే వ్యక్తి గురించి చెప్పబడింది. ఇది షరియత్‌లో ఆమోదయోగ్యము కాదు.

(అల్ బసాయిర్: 212)

అల్ జౌహరతున్ నయ్యిరహ్లో ఉంది:

మృతుడిని సమాధి చేసిన తరువాత ఒక ఒంటెను జుబహ్ చేసి దాని మాంసాన్ని పంచిపెట్టడానికి పట్టేటంత సమయం అతడి సమాధి వద్ద కూర్చొవడం ముస్తహబ్. అక్కడ కూర్చొని ఖుర్ఆన్ ఫటించాలి మరియు మృతుని కొరకు ప్రార్థించాలి. ఎందుకంటే సుననే అబూదావూద్ లో ఇలా ఉంది: మృతుడ్ని సమాధి చేయడం ముగిసిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అక్కడే నిలబడి "మీ సోదరుడి కొరకు అల్లాహ్ తఆలా తో మగ్ఫిరత్ (క్షమాపణ) కోరండి మరియు అతడు నిలకడగా ఉండాలని దుఆ చేయండి. ఎందుకంటే ఇప్పుడు అతడు ప్రశ్నించబడతాడు. అలాగే హజ్రత్ ఇబ్నె ఉమర్ ర.జి గారు సమాధి చేసిన తరువాత సమాధిపై సూర ఎ బఖరా ఆరంభము మరియు చివరి భాగము పఠించడాన్ని ముస్తహబ్‌గా పేర్కొనేవారు.

(అల్ జౌహరతున్నయ్యిరహ్: 111)

ఇమామ్ ముహమ్మద్ మరియు ఇమామ్ అహ్మద్ గారి అభిప్రాయం

ఇమామ్ ముహమ్మద్ ఇబ్‌నుల్ హసన్ రహ్మ గారు మరియు ఒక ఉల్లేఖనం ప్రకారం ఇమామ్ అహ్మద్ ఇబ్నె హంబల్ రహ్మ గారు (సమాధిపై ఖుర్ఆన్ పఠించడం) మక్‌రూహ్ కాదని (అనగా ధర్మసమ్మతమైనదని) అన్నారు. ఎందుకంటే అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ ర.జి గారిచే ఉల్లేఖించబడింది, వార్ని సమాధి చేసిన తరువాత వారి సమాధి పై సూర ఎ బఖరా యొక్క ఆరంభము మరియు చివరి భాగము చదవాలని వారు వసియ్యత్ చేశారు.

(అల్ ఫిక్‌హుల్ అక్బర్: 120)

షేఖ్ అబ్దుల్ హఖ్ ముహద్దిస్ దెహ్లవీ రహ్మ గారి మస్లక్

షేఖ్ అబ్దుల్ హఖ్ ముహద్దిస్ దెహ్లవీ రహ్మ గారు "అష్‌అతుల్ లమఆత్ షరహ్ మిష్కాత్"లో వ్రాస్తున్నారు:

సమాధులను దర్శించే విషయంలో సున్నత్ నుండి రుజువు అయిన కార్యాలు "మృతులకు సలామ్ చేయడం, వారి కొరకు ఇస్తెగ్‌ఫార్ చేయడం మరియు ఖుర్ఆన్ పారాయణం యొక్క ఈసాలే సవాబ్ చేయడం".

(జామిఉల్ ఫతావా: 1/63)

షేఖ్ ఇజ్జుద్దీన్ ఇబ్నె అబ్దుస్ సలామ్ గారి వృత్తాంతము

షేఖ్ అబ్దుల్లాహ్ యాఫయీ రహ్మ గారు "రౌజుర్ రయ్యాహీన్" లో పేర్కొన్నారు షేఖ్ ఇజ్జుద్దీన్ ఇబ్నె అబ్దుస్ సలామ్ రహ్మ గారు తాము బ్రతికుండగా "ఖుర్ఆన్ పారాయణం యొక్క పుణ్యము మృతునికి చేరదని" ఫత్వా ఇచ్చేవారు. కాని వారు చనిపోయిన తరువాత వారి ఓ

శిష్యునికి కలలో వారి దర్శనం అయింది. శిష్యుడు వారితో ఈ విధంగా ప్రశ్నించాడు "బ్రతికుండగా మీరు ఖుర్ఆన్ పారాయణం యొక్క పుణ్యము మృతునికి చేరదు అని ఫత్వా ఇచ్చే వారు. ఇప్పుడు కళ్ళారా చూసి ఉంటారు కదా? మరి ఇప్పుడు మీ అభిప్రాయము ఏమిటి? దానికి షేఖ్ ఇజ్జుద్దీన్ రహ్మ గారు ఇలా సమాధానమిచ్చారు: నేను ఆ లోకంలో ఈ ఫత్వా ఇచ్చేవాడిని కాని ఇక్కడ అల్లాహ్ తఆలా యొక్క కరుణను చూసి నా ఫత్వాను వెనక్కి తీసుకున్నాను.

(అష్అతుల్ లమ్ఆత్: 1/417; అల్ బసాయిర్: 215)

ఇప్పటి వరకు మీరు దివ్య ఖుర్ఆన్ పఠించి మృతుల ఆత్మలకు అర్పించడం మరియు సమాధి చేసిన తరువాత సమాధిపై ఖుర్ఆన్ పఠించడం గురించి పెద్ద పెద్ద ఫుకహాల మాటలు హదీసుల వెలుగులో చూశారు. దీనిపై ఉమ్మత్ యొక్క ఇజ్మా ఉంది. ఈ విషయంలో గైర్ ముకల్లిదీన్ల ప్రముఖ విద్వాంసులు కూడా మాతో ఏకీభవించారు. వారి మాటలను కొన్నిటిని వీక్షించండి:

నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ భోపాలీ రహ్మ గారి అభిప్రాయం

జ్ఞాన పరంగా గైర్ ముఖల్లిదీన్ల నాయకుడు హజ్రత్ మౌలానా నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ భోపాలీ రహ్మ గారు తమ పుస్తకము "ఫత్హుల్ బాబ్" దేన్నయితే అబ్దుల్ ముయీద్ సలఫీ "అఖీదతుల్ మోమిన్" పేరుతో క్రూడీకరించారో ఆ పుస్తకము యొక్క 116వ పేజీలో ఇలా వ్రాస్తున్నారు: "హదియా (బహుమానము); దుఆ" ఇస్తెగ్ఫార్, తిలావత్ మరియు నమాజ్ యొక్క పుణ్యము కూడా (మృతునికి) చేరుతుంది. కాని వీటన్నిటినీ మృతుని తరుపునుండి చేసుండాలి. వాటిని తిరస్కరించడం షరియత్ ఆశయానికి వ్యతిరేకం. మరి సువ్వమ్, చహ్లుమ్, షష్మాహీ, బర్సీ చేయడం బిద్ఆత్ మరియు మార్గభ్రష్టత్వం.

(అఖీదతుల్ మోమిన్: 116)

మౌలానా అబుల్ వఫా సనాఉల్లాహ్ అమ్రిత్సరీ రహ్మ గారి అభిప్రాయం:

గైర్ ముకల్లిదీన్ల మరో నాయకుడు మౌలానా అబుల్ వఫా సనాఉల్లాహ్ అమ్రిత్సరీ రహ్మ గారు ఫతావా సనాయియ్యా లో వ్రాస్తున్నారు:

హువల్ ముఫ్ఫిఖ్: చివరిలో వచ్చిన అహ్లే ఉదీస్ విద్వాంసులలో నుండి ముహమ్మద్ ఇబ్నె ఇస్మాయీల్ రహ్మ గారు "సుబులుస్ సలామ్" లో హనఫీల మస్లక్ను రాజెహ్ (ఉత్తమము) అని తెలిపారు. అనగా "ఖుర్ఆన్ పారాయణం మరియు అన్ని శారీరక ఆరాధనల పుణ్యము మృతునికి చేరడం" ఆధారాల పరంగా ఎక్కువ పఠిష్టమైనదని వారు అన్నారు. అలాగే అల్లామా షౌకానీ రహ్మ గారు కూడా "నైలుల్ అవ్తార్"లో దీన్నే హఖ్ అని అన్నారు. కాని సంతానము వరకే పరిమితం చేశారు. అనగా సంతానము తమ తలిదండ్రులకు దివ్య ఖుర్ఆన్ పఠనము లేదా ఇంకేదైనా శారీరక ఆరాధన యొక్క పుణ్యము అందించాలనుకుంటే అది ధర్మసమ్మతమైన కార్యము అని అన్నారు. ఎందుకంటే పిల్లల సదాచరణలన్నీ అవి ధనిక లేక శారీరక ఆరాధనలైనా, శారీరక ఆరాధనల్లో ఖుర్ఆన్ పఠనము అయినా, నమాజు అయినా, ఉపవాసము అయినా లేక ఇంకేమైనా అన్నిటి పుణ్యము తల్లిదండ్రులకు చేరుతుంది.

(ఫతావా సనాయియ్యా: 1/533)

ఇమామ్ ఇబ్నె జౌజీ రహ్మ గారి అభిప్రాయము

వారు షర్హుల్ మిన్హాజ్లో తెలుపుతున్నారు:

మా వద్ద మష్హూర్ కౌల్ (ప్రసిద్ధిగాంచిన ఫత్వా) ప్రకారము ఖుర్ఆన్ పఠనము యొక్క

పుణ్యము మృతునికి చేరదు. మరియు ముఖ్తార్ (అనగా ఆమోదించబడినది) ఏమిటంటే ఎప్పుడైతే అల్లాహ్ తఆలాతో ఖుర్ఆన్ పఠనము యొక్క పుణ్యము చేర్చమని ప్రార్థిస్తారో (దాని పుణ్యము) చేరుతుంది. (అనగా ఓ అల్లాహ్ ! ఈ ఖుర్ఆన్ పఠనము యొక్క పుణ్యము ఫలానా మృతునికి అందించండి అని అనాలి). మరియు ఈ విధంగా ఖుర్ఆన్ పఠనము యొక్క పుణ్యము చేరుతుందని నమ్మడమే యుక్తమైనది. ఎందుకంటే ఇది దుఆ. మరి దుఆ చేసేవాడి ఆధీనములో లేని దాని గురించి మృతుని కొరకు దుఆ చేయడం ధర్మసమ్మతమైనప్పుడు తమ ఆధీనములో ఉన్న దాని గురించి దుఆ చేయడం కచ్చితంగా ధర్మసమ్మతమే అవుతుంది. మరియు దుఆ యొక్క లాభము నిస్సంకోచముగా మృతునికి కలుగుతుంది. అలాగే బ్రతికున్నవారికి కూడా కలుగుతుంది. వారు దగ్గరగా ఉన్నా లేక దూరముగా ఉన్నా. మరియు దీనికి సంబంధించి ఎన్నో హదీసులు ఉన్నాయి. వాస్తవంగా శ్రేష్ఠమైనది ఏమిటంటే మనిషి తన సోదరుడి కోసం కనబడకుండా దుఆ చేయాలి.

(ఫతావా సనాయియ్యా: 1/535; ఫతావా నజీరియ్యా: 1/441-444)

మౌలానా అబుల్ వఫా సనాఉల్లాహ్ అమ్రిత్సరీ రహ్మ గారి చివరి ఫత్వా:

మౌలానా అబుల్ వఫా సనాఉల్లాహ్ అమ్రిత్సరీ రహ్మ గారు **ఫతావా సనాయియ్యా**లో పరిశోధనతో కూడిన తమ చివరి నిర్ణయాన్ని తెలుపుతున్నారు:

ఖుర్ఆన్ పఠనము ద్వారా ఈసాలే సవాబ్ విషయంలో పరిశోధన తరువాత మా ఫత్వా ఇదే: ఎవరైనా ఖుర్ఆన్ పఠించి పుణ్యాన్ని మృతునికి అర్పిస్తే దాని పుణ్యము మృతునికి అందుతుంది. కాని షరతు ఏమిటంటే పఠించేవాడు స్వయంగా పుణ్యం కోసం, ఎటువంటి ఆచార సాంప్రదాయాలను అనుసరించకుండా పఠించాలి.

(ఫతావా సనాయియ్యా: 1/536)

చూడండి, అల్లామ్మా షౌకానీ, అల్లామ్మా ఇబ్నె జౌజీ, మౌలానా ముహమ్మద్ ఇస్మాయీల్ అమీర్, మౌలానా అబుల్ వఫా అమ్రిత్సరీ మరియు నవాబ్ సిద్దీఖ్ హసన్ భోపాలీ (రహ్మ) లాంటి అహ్లే హదీసుల విద్వాంసులు, ఎవరిపైన అయితే వారి వర్గము యొక్క పునాది ఉందో వారందరూ దివ్య ఖుర్ఆన్ ద్వారా ఈసాలే సవాబ్ చేయడం హదీసుల నుండి రుజువు అయిన కార్యమని ఈ విషయంలో అంతా ఏకీభవించారు. కాని దాని షరతు ఏమిటంటే వేతనము లేకుండా, ఒక నిర్ణీత సమయాన్ని కేటాయించుకోకుండా, ఆనవాయితీలు ఆచారాలు ఏమీ పాటించకుండా ఉండాలి. ఎందుకంటే షరియత్ దీన్నే అనుమతించింది. మరి మేము చెప్పేది కూడా ఇదే కదా.

భారత దేశపు ముఫ్తి ఎ ఆజమ్, ఫకీహున్ నఫ్స్ హజ్రత్ మౌలానా సయ్యద్ అబ్దుర్ రహీమ్ సాహెబ్ లాజ్‌పూరీ దామత్ ఫుయూజుహుమ్ తమ ఫతావా రహీమియా 6/192లో వ్రాస్తున్నారు:

సారాంశము ఏమిటంటే పేరుప్రతిష్ఠల కోసం లేక బంధువుల బలవంతం మీద, రోజు మరియు తేదీని కేటాయించుకొని, అందరినీ ఆహ్వానించి, సామూహికంగా ఈసాలే సవాబ్ చేయడం లాంటి ఆనవాయితీలు, ఆచారాలు లేకుండా మృతుడి బంధుమిత్రులు ఈసాలే సవాబ్ కొరకు ఖుర్ఆన్ పారాయణం చేసుకుంటే దానికి అస్కారము ఉంది. అది నిషేధితము కాదు.

సారాంశము:

ఈ ఉల్లేఖనాలు మరియు ఫ్కహా, ముహద్దిసీన్‌లు పేర్కొన్న వాటన్నిటి సారాంశము ఏమిటంటే అన్ని సదాచారాల పుణ్యము ప్రత్యేకించి

దివ్య ఖుర్ఆన్ పఠించి దాని పుణ్యము చనిపోయిన వారి ఆత్మలకు బహూకరించవచ్చును. దీనిపై మొత్తము ఉమ్మతు తరతరాలుగా అమలు చేస్తూవస్తోంది. వారు స్వర్గస్తులైతే ఈసాలే సవాబ్ వారి శ్రేణులను పెంచే సాధనమవుతుంది. ఒకవేళ వారు నరకస్తులైతే ఈసాలే సవాబ్ యొక్క బర్కత్ (శుభము) తో వారి శిక్ష తగ్గుతుంది. కాని షరతు ఏమిటంటే ధార్మిక నియమాల ప్రకారము ఈసాలే సవాబ్ జరగాలి.

ముఖ్య గమనిక

షరియత్ ఈసాలే సవాబ్ కొరకు ఎటువంటి ప్రత్యేక విధానాన్ని కేటాయించలేదు. "దానధర్మాల ద్వారానే లేక నఫిల్ నమాజుల ద్వారానే లేక రోజా మరియు హజ్‌ల ద్వారానే పుణ్యాన్ని అందించవచ్చు" అని ఎటువంటి పరిమితులు లేవు. అన్ని రకాల ఆరాధనల ద్వారా చనిపోయిన వారికి ఈసాలే సవాబ్ చేయవచ్చు. ఉదాహరణకు నఫిల్ నమాజు, నఫిల్ రోజా, నఫిల్ హజ్ లేదా జికర్ మరియు తజ్‌బీహ్ లేదా దానధర్మాలు చేసి పేదలకు అన్నంపెట్టి, అనాధలకు బట్టలు పెట్టి, ఖుర్ఆన్ పఠించి, మసీదు లేక మదరసాను నిర్మించి, దైవ సృష్టితాలన్నిటికి లాభము చేకూర్చడానికి బావి త్రవ్వించి, ఇలాంటివేమైనా ఇతర లాభదాయక పనులు చేసి, మసీదు లేక మదరసాలో దివ్య ఖుర్ఆన్, హదీసు లేదా ఫిఖా పుస్తకాలను ఇచ్చి, ఏదైనా పుస్తకాన్ని స్వయంగా వ్రాసి.... ఇలా ఎటువంటి మంచి మరియు, లాభదాయకమైన పనిని చేసి దాని పుణ్యాన్ని చనిపోయినవారి ఆత్మలకు అందించవచ్చు. కాని ఇది ఎలాపడితే అలా చేయకూడదు, దాని కొరకు ప్రత్యేకించి ఒక సమయాన్ని లేక విధానాన్ని కేటాయించుకోకూడదు, దాని పై ఎటువంటి వేతనమూ తీసుకోకూడదు.

నేడు ముస్లింలలో చలామణిలో ఉన్న ఈసాలే సవాబ్ విధానము యొక్క ఆధారము ఎక్కడా లభించదు. ఎవరైనా చనిపోతే అతడి జియారత్ పేరుతో, సున్నత్‌గా భావిస్తూ రెండవ లేక మూడవ రోజు డబ్బు ఇచ్చి ఖుర్ఆన్ చదివించడం, మిటాయిలు పంచిపెట్టడం ఇది ఖుర్ఆన్ లోనూ, హదీసు లోనూ, సహాబా ఎ కిరామ్ ర.జి ల జీవితాలలోనూ, నలఫ్ సాలిహీన్‌ల బోధనలలోనూ ఎక్కడా ఉండు. నా సోదరులారా ! ఈ విధంగా ఒక రోజును కేటాయించి, ఈసాలే సవాబును అనివార్యము, తప్పనిసరి విధిగా భావించడము తప్పు. అలాగే వేతనము ఇచ్చి ఖుర్ఆన్ చదివించడంలో ఎలాంటి పుణ్యము లేదు. గుర్తుంచుకోండి ఇలా చేయడం వల్ల మృతునికి ఎలాంటి పుణ్యము లభించదు. ఎందుకంటే వేతనము తీసుకొని ఖుర్ఆన్ పఠించేవాడికి ఎలాంటి పుణ్యము లభించదని ఫుకహా ఎ కిరామ్ వ్రాశారు. మరి చదివిన వాడికే లభించనప్పుడు చనిపోయినవాడికి ఎలా లభిస్తుంది?

హిదాయా లో ఇలా ఉంది:

వేతనము తీసుకొని ఖుర్ఆన్ పఠిస్తే మృతునికీ పుణ్యము లభించదు, చదివే వాడికీ లభించదు.

అంతేకాదు దీని తరువాత దస్వా, బీస్‌వా, చాలీస్వా, సెహ్ మాహీ, షష్ మాహీ మరియు బర్సీ చేసి రెండవ బర్సీ షాబాన్ పండుగలో చేసి మృతులలో కలిపేస్తారు. ఇవన్నీ వీరు ఎక్కడినుండి తెచ్చుకున్నారో దేవుడికే తెలియాలి. ఇవాళ ముస్లింలలో ఓ ధార్మిక విశ్వాసంగా రూపుదిద్దుకున్న ఈ ఆచారము వాస్తవానికి హిందువుల ఆచారము.

ఇక జనాజా నమాజు, జియారత్‌లో పాల్గొన్న వారికి తేజా మిఠాయిలు, తినుభండారాలు, దస్వా యొక్క నాన్ మరియు హల్వా, చహ్‌లుమ్

మరియు బర్సీ యొక్క బిరియానీలు తినిపించడం జరుగుతుందో ఇది కేవలం చనిపోయినవాడి పేరున జల్సా చేసుకోవడమే. ఇది హిందువుల ఆచారము. కాబట్టి దీని నుండి దూరంగా ఉండాలి.

కబీరీలో ఫతావా బజ్జాజీ నుండి ఉటంకించబడింది:

సమాధి గావించిన తరువాత మొదటి రోజు, మూడవ రోజు మరియు ఒక వారము గడిచిన తరువాత విందు ఏర్పాటు చేయడం, ఆ దినాలలో భోజనాన్ని సమాధి వద్దకు తీసుకెళ్ళడం, ఖుర్ఆన్ ఖ్వానీ కొరకు విందు ఏర్పాటు చేయడం, సూర ఎ అన్ఆమ్ మరియు సూర ఎ ఇఖ్లాస్ పఠించడం, ఖత్మే ఖుర్ఆన్ కొరకు ధర్మజ్ఞులను, ఖారీలను జమా చేయడం ఇవన్నీ మక్రూహ్ (అఇష్టకరమైన) కార్యాలు. సారాంశము ఏమిటంటే ఖుర్ఆన్ ఖ్వానీ చేసేటప్పుడు విందు ఏర్పాటు చేయడం మక్రూహ్. మరియు ఈ కరాహత్ కేవలం విందు ఏర్పాటు చేయడం వల్ల వచ్చింది.

(కబీరీ: 565)

ఒక పొరపాటు

వీటన్నిటిని మించి ఈ దురాచారాలను అవలంభించనివారిని, వాటిలో పాల్గొనని వారిని నిందిస్తారు. వారి పట్ల కోపాన్ని వ్యక్తం చేస్తారు. కొంత మంది జియారత్, తేజాలను ధర్మసమ్మతమైనవిగా నిరూపించేందుకు షేఖైన్ (ఇమామ్ బుఖారీ, ఇమామ్ ముస్లిం)లు ఉమ్ముల్ మూమినీన్ హజ్రత్ ఉమ్మె సలమా ర.జి గారి నుండి ఉల్లేఖించిన హదీసును ఎత్తి చూపిస్తారు. ఆ ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: ఏ స్త్రీ అయితే అల్లాహ్ తఆలాను, ప్రళయ దినాన్ని విశ్వసిస్తుందో ఆమెకు 3 రోజులకు మించి ఒకరి బాధలో శోఖించడము, అలంకరణను వదిలేయడము ధర్మసమ్మతము కాదు. ఒకవేళ తన భర్త చనిపోతే మొత్తం నాలుగు నెలల, పది రోజుల వరకు (అనగా ఇద్దత్ ముగిసేంతవరకు) సోఖములో ఉండాలి, సింగారాన్ని వదిలేయాలి. ఇక మీరే ఆలోచించండి ఈ హదీసుకు, వీరి చేష్టలకు ఏమైనా సంబంధము ఉందా?

భారత దేశపు ముఫ్తి ఎ ఆజమ్, ఫకీహున్ నఫ్స్ హజ్రత్ మౌలానా ముఫ్తీ సయ్యద్ అబ్దుర్ రహీమ్ సాహెబ్ లాజ్‌పూరీ రహ్మ గారు హజ్రత్ షాహ్ అబ్దుల్ అజీజ్ ముహద్దిస్ దెహ్‌లవీ రహ్మ గారి ఫత్వాను ఉటంకిస్తున్నారు:

మూడవ రోజు లేదా ఇంకే ఇతర రోజుని కేటాయించుకొని అలాగే దాన్ని అనివార్యము మరియు తప్పని సరి విధి అని భావించడానికి ఎటువంటి ఆధారము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి షరియత్‌లో లేదు. "నిసాబుల్ ఎహ్‌తెసాబ్" గ్రంథకర్త దీన్ని మక్రూహ్ అని తెలిపారు. ఒక ఆనవాయితీ, ఆచారములాగా ప్రత్యేకించి కొన్ని రోజులను కేటాయించుకోవడాన్ని వదిలేసి ఏవైనా ఇతర రోజుల్లో ఈసాలే సవాబ్ చేసుకోవాలి.

(ఫతావా రహీమియా: 8/192)

నిరాడంబరంగా, ఎటువంటి ఆచారాలు, ఆనవాయితీలు లేకుండా అలాగే వేతనము ఏమీ లేకుండా ఖుర్ఆన్ పఠనము, దైవ ధ్యానము, తస్బీహ్ మొదలైన వాటి పుణ్యాన్ని సంకల్పశుద్ధితో చనిపోయిన వారి ఆత్మకు అందిస్తే అతడికి తప్పకుండా చేరుతుందని అల్లాహ్ తఆలా పై గట్టి నమ్మకము ఉంది. ఎందుకంటే సంకల్ప శుద్ధి ఉన్నట్లయితే ఏ సత్కార్యము వృధా అవ్వదు. ఎందుకంటే సదాచరణలన్నీ సంకల్పము పైనే ఆధారపడి ఉన్నాయి.

Youtube/Idara Ashraful Uloom Trust

درسే ఖుర్ఆన్

నూరో ఎ నూర్

షురూ అల్లాహ్ కే నామ్ సే జో బడా మెహెర్బాన్ ఔర్ నిహాయత్ రహమ్ కర్నే వాలా హై.

వలకద్ అన్‌జల్‌నా ఇలైకుమ్ ఆయాతిమ్ ముబయ్యినాతివ్ వమసలమ్ మినల్లజీన ఖలొ మిన్ కబ్లికుమ్ వ మౌయిజతల్ లిల్‌ముత్తకీన్

హమ్నే తుమ్‌హారీ తరఫ్ ఖులీ ఔర్ రౌషన్ ఆయతేఁ ఆయతేఁ ఉతార్‌దీ హైఁ ఔర్ ఉన్ లోగోఁ కీ కహానీ భీ తుమ్ సే పెహ్లే గుజర్‌చుకే హైఁ ఔర్ పర్హేజ్‌గారోఁ కేలియే నసీహత్.

అల్లాహు నూరుస్సమావాతి వల్ అర్జ్ మసలు నూరిహీ కమిష్‌కాతిన్ ఫీహా మిస్‌బాహ్ అల్ మిస్‌బాహు ఫీ జుజాజిహ్ అజ్జుజాజతు కఅన్నహా కౌకబున్ దుర్రియ్యుయ్ యూకదు మిన్ షజరతిమ్ ముబారకతిన్ జైతూనతిల్ లాషర్‌కియ్యతివ్ వలా గర్‌బియ్యతిన్ యకాదు జైతుహా యుజీఉ వలౌలమ్ తమ్‌సస్‌హు నార్ నూరున్ అలా నూర్ యహ్‌దిల్లాహు లినూరిహీ మయ్ యషాఉ వ యజ్‌రిబుల్లాహుల్ అమ్‌సాల లిన్నాస్ వల్లాహు బికుల్లి షైఇన్ అలీమ్

అల్లాహ్ నూర్ హై ఆస్మానోఁ కా ఔర్ జమీన్ కా. ఉస్కే నూర్ కీ మిసాల్ మిస్ల్ ఏక్ తాక్ కే హై, జిస్మే చరాగ్ హెూ. ఔర్ చరాగ్ షీషే కీ కిందీల్ మే హెూ ఔర్ షీషా మిస్ల్ చమక్తే హువే రోషన్ సితారే వేూ. వో చరాగ్ ఏక్ బాబర్కత్ దరఖ్త్ జైతూన్ కే తేల్ సే జలాయా జాతా హెూ జో దరఖ్త్ నా మష్రికీ హై నా మగ్రిబీ ఖ్వాహ్ వో తేల్ కరీబ్ హై కే అప్ హీ రోష్నీ దేనే లగే. అగర్‌చే ఉసే ఆగ్ నా భీ ఛూయే నూర్ పర్ నూర్ హై. అల్లాహ్ తఆలా అప్నే నూర్ కీ తరఫ్ రెహ్‌నుమాయీ కర్తా హై జిసే చాహే. లోగోఁ కే సమఝ్నే కో యే మిసాలేఁ అల్లాహ్ తఆలా బయాన్ ఫర్మా రహా హై, ఔర్ అల్లాహ్ తఆలా హర్ చీజ్ కే హాల్ సే బఖూబీ వాకిఫ్ హై.

ఫీ బుయూతిన్ అజినల్లాహు అన్ తుర్‌ఫఅ వ యుజ్‌కర ఫీహస్‌ముహూ యుసబ్బిహు లహూ ఫీహా బిల్ గుదువ్వి వల్ ఆసాల్

ఉన్ ఘరోఁ మే జిన్కే బులంద్ కర్నే ఔర్ జిన్ మే అప్నే నామ్ కీ యాద్ కా అల్లాహ్ తఆలా నే హుకుమ్ దియా హై. వహాఁ సుబహ్ వ షామ్ అల్లాహ్ తఆలా కీ తజ్‌బీహ్ బయాన్ కర్తే హైఁ.

అల్లాహ్ నూర్ హై ఆస్మానోఁ కా ఔర్ జమీన్ కా:

యానీ అగర్ అల్లాహ్ నా హొతా తో నా ఆస్మాన్ మే నూర్ హొతా నా జమీన్ మే. నా ఆస్మానో జమీన్ మే కిసీ కో హిదాయత్ హీ నసీబ్ హొతీ. పస్ వో అల్లాహ్ తఆలా హీ ఆస్మానో జమీన్ కో రోషన్ కర్నే వాలా హై. ఉస్కీ కితాబ్ నూర్ హై. ఉస్కా రసూల్ (బహైసియతే సిఫాత్ కే) నూర్ హై. యానీ ఉన్ దోనోఁ కే జరియే సే జిందగీ కీ తారీకియోఁ ఎమే రెహ్నుమాయీ ఔర్ రోష్నీ హాసిల్ కీ జాతీ హై. జిస్ తరహ చరగ్ ఔర్ బల్బ్ సే ఇన్సాన్ రోష్నీ హాసిల్ కర్తా హై. హదీస్ సే భీ అల్లాహ్ కా నూర్ హొనా సాబిత్ హై. వలకల్ హందు అన్త నూరుస్సమావాతి వల్ అర్జ్ వ మన్ ఫీహిన్న (బుఖారీ, ముస్లిం) పస్ అల్లాహ్ కీ జాత్ నూర్ హై. ఉస్కా హిజాబ్ నూర్ హై ఔర్ హర్ జాహిరీ వ మానవీ నూర్ కా ఖాలిక్, ఉస్కా అతా కర్నే వాలా ఔర్ ఉస్కీ తరఫ్ హిదాయత్ కర్నే వాలా సిర్ఫ్ ఏక్ అల్లాహ్ హై. (ఐసరుత్తఫాసీర్)

నూర్ పర్ నూర్ హై:

యానీ జిస్ తరహ ఏక్ తాక్ మే ఐసా చిరాగ్ హొ జో షీషే కీ కిందీల్ మే హొ ఉస్మే ఏక్ బాబర్కత్ దరఖ్త్ కా ఐసా ఖాస్ తేల్ డాలా గయా హొ కే వో ఆగ్ (దియా సిలాయీ) దిఖాయే బగైర్ హీ బజాతే ఖుద్ రోషన్ హొజానే కే కరీబ్ హొ. యూఁ యే సారీ రోష్నియాఁ ఏక్ తాక్ మే ముజ్తమే హొగయేఁ ఔర్ వో బుక్అయే నూర్ బన్గయా. ఇసీ తరహ అల్లాహ్ కే నాజిల్ కర్దా దలాయిల్ వ బరాహీన్ కీ హైసియత్ హై కే వో వాజెహ్ భీ హైఁ ఔర్ ఏక్ సే ఏక్ బఢ్కర్ భీ యానీ నూరున్ అలా నూర్ జో మష్రికీ హై నా మగ్రిబీ కా మత్లబ్ హై. వో దరఖ్త్ ఐసే ఖులే మైదాన్ ఔర్ సహ్రా మే హై కే ఉస్ పర్ ధూప్ సిర్ఫ్ సూరజ్ కే చఢ్నే కే వఖ్త్ యా గురూబ్ కే వఖ్త్ హీ నహీ పఢ్తీ బల్కే సారా దిన్ వో ధూప్ మే రెహ్తా హై. ఔర్ ఐసే దరఖ్త్ కా ఫల్ బొహొత్ ఉందహ్ హొతా హై. ఔర్ మురాద్ ఉస్సే జైతూన్ కా దరఖ్త్ హై జిస్కా ఫల్ ఔర్ తేల్ సాలన్ కే తౌర్ పర్ భీ ఇస్తెమాల్ హొతా హై. ఔర్ ఉరాగ్ మే తేల్ కే తౌర్ పర్ భీ.

అల్లాహ్ తఆలా అప్నే నూర్ కీ తరఫ్ రెహ్నుమాయీ కర్తా హై జిసే చాహే:

'నూర్' సే మురాద్ ఈమాన్ వ ఇస్లామ్ హై. యానీ అల్లాహ్ తఆలా జిన్ కే అందర్ ఈమాన్ కీ రగ్బత్ ఔర్ ఉస్కీ తలబ్ దేఖ్తా హై ఉన్కీ ఇస్ నూర్ కీ తరఫ్ రెహ్నుమాయీ ఫర్మాదేతా హై. జిస్సే దీన్ వ దునియా కీ సఆదతోఁ కే దర్వాజే ఉన్కేలియే ఖుల్జాతే హైఁ.

లోగోఁ కే సమఝ్నే కో యే మిసాలేఁ అల్లాహ్ తఆలా బయాన్ ఫర్మారహా హై:

జిస్ తరహ అల్లాహ్ నే యే మిసాల్ బయాన్ ఫర్మాయీ జిస్మే ఉస్నే ఈమాన్ కో ఔర్ అప్నే మోమిన్ బందే కే దిల్ మే ఉస్కే రాసిఖ్ హొనే ఔర్ బందోఁ కే అహ్వాలే కులూబ్ కా ఇల్మ్ రఖ్నే కో వాజెహ్ ఫర్మాయా కే కౌన్ హిదాయత్ కా అహల్ హై ఔర్ కౌన్ నహీ.

ఉన్ ఘరోఁ మే జిన్కే బులంద్ కర్నే ఔర్ జిన్ మే అప్నే నామ్ కీ యాద్ కా అల్లాహ్ తఆలా నే హుకుమ్ దియా హై:

జబ్ అల్లాహ్ తఆలా నే కల్బే మోమిన్ కో ఔర్ ఉస్మే జో ఈమాన్ ఔర్ హిదాయత్ ఔర్ ఇల్మ్ హై ఉస్కో ఐసే చరాగ్ సే తష్బీహ్ దీ జో షీషే కీ కందీల్ మే హొ ఔర్ జో సాఫ్ షఫ్ఫాఫ్ తేల్ సే రోషన్ హొ తో అబ్ ఉస్కా మెహొల్ బయాన్

కియా జారహా హై కే యే కందీల్ ఐసే ఘరోఁ మే హై జిన్ కీ బాబత్ హుకుమ్ దియా గయా హై కే ఉన్హే బులంద్ కియా జాయే. ఔర్ ఉన్మే అల్లాహ్ కా జికర్ కియా జాయే. ముఅద్ మస్జిదేఁ హైఁ జో అల్లాహ్ కో జమీన్ కే హిస్సోఁ మే సబ్ సే జ్యాదా మెహ్బూబ్ హైఁ. బులందీ సే ముఅద్ మెహెజ్ సంగో ఖిష్త్ కీ బులందీ నహీ హై బల్కే ఉస్మే మస్జిదోఁ కో గందగీ, లగ్వియ్యాత్ ఔర్ గైర్ మునాసిబ్ అక్వాలో అఫ్ఆల్ సే పాక్ రఖ్నా భీ షామిల్ హై. వర్నా మెహెజ్ మస్జిదోఁ కీ ఇమారతోఁ కో ఆలీషాన్ ఔర్ ఫలక్ బోస్ బనాదేనా మత్లూబ్ నహీ హై. బల్కే అహాదీస్ మే మస్జిదోఁ కో జర్ నిగార్ ఔర్ జ్యాదా ఆరాస్తా వ పైరాస్తా కర్నే సే మనా కియా గయా హై. ఔర్ ఏక్ హదీస్ మే తో ఉసే కుర్బే ఖియామత్ కి అలామాత్ మే సే బత్లాయా గయా హై. (అబూదావూద్) అలావా అజీఁ జిస్ తరహ్ మస్జిదోఁ మే తిజారత్ వ కారోబార్ ఔర్ షోరో షగబ్ మమ్నూ హైఁ క్యూఁ కే యే మస్జిదోఁ కే అసల్ మఖ్సద్ 'ఇబాదత్' కే మునాఫీ హై. ఇసీ తరహ్ అల్లాహ్ కా జికర్ కర్నే మే యే బాత్ భీ షామిల్ హై కే సిర్ఫ్ ఏక్ అల్లాహ్ కా జికర్ కియా జాయే. ఉసీ కీ ఇబాదత్ కీజాయే ఔర్ సిర్ఫ్ ఉసీ కో మదద్ కేలియే పుకారా జాయే. "వ అన్నల్ మసాజిద లిల్లాహ్ ఫలా తద్ఉ మఅల్లాహి అహదా" మస్జిదేఁ అల్లాహే కేలియే హైఁ. పస్ అల్లాహ్ కే సాథ్ కిసీ కో మత్ పుకారో. (సూర ఎ జిన్: 18)

వహాఁ సుబహ్ వ షామ్ అల్లాహ్ తఆలా కీ తజ్బీహ్ బయాన్ కర్తే హైఁ.

తస్బీహ్ సే ముఅద్ నమాజ్ హై. ఆసాల్ అసీల్ కీ జమా హై. బమానా షామ్. యానీ అహ్లే ఈమాన్ జిన్కే దిల్ ఈమానో హిదాయత్ కే నూర్ షే రోషన్ హోతే హైఁ సుబహ్ వ షామ్ మస్జిదోఁ మే అల్లాహ్ కీ రజా కేలియే నమాజ్ పడ్తే ఔర్ ఉస్కీ ఇబాదత్ కర్తే హైఁ.

అమల్ ముఖ్తసర్
సవాబ్ జ్యాదా

అగర్ ఆప్ చాహ్తేఁ కే హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ కీ ఆల్ సే 4 గులామ్ ఆజాద్ కరేఁ తో ఆప్:

లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీకలహూ లహుల్ ముల్కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైయిన్ కదీర్

దస్ మర్తబా పఢా కీజియే

(బుఖారీ: కితాబుద్దావాత్)

Youtube/Idara Ashraful Uloom Trust

درسے حدیث

شوہر کا شکر

اِس دنیا مے دکھ اور رنج بھی ہے اور آرام اور خوشی بھی۔ شادمانی بھی ہے اور غمی بھی۔ شیرینی بھی ہے اور تلخی بھی۔ سردی بھی ہے اور گرمی بھی۔ خوشگواری بھی ہے اور ناخوشگواری بھی۔ اور سب کچھ اللہ تعالیٰ ہی کی طرف سے اور اسی کے حکم اور فیصلے سے ہوتا ہے۔ اسلیے اللہ تعالیٰ پر ایمان رکھنے والے بندے کا حال یہ ہونا چاہیے کہ جب کوئی دکھ اور مصیبت پیش آجائے تو وہ مایوسی اور سراسیمگی کا شکار نہ ہو۔ بلکہ ایمانی صبر و صبات کے ساتھ اسکو برداشت کرے۔ اور دل مے اِس یقین کو تازہ کرے کہ یہ سب کچھ اللہ تعالیٰ کی طرف سے ہے جو ہمارے حکیم اور کریم رب ہے۔ اور وہی ہم کو اِس دکھ اور مصیبت سے نجات دینے والا ہے۔ اِسی طرح جب اولاد یا روزگار وغیرہ اور اسکے چاہتے ہوئے نہ مل رہی ہے اور خوشی و شادمانی کے سامان میسر ہو تو بھی وہ اِس کو اپنا کمال اور اپنی کوشش کا نتیجہ نہ سمجھے۔ بلکہ اس وقت اپنے دل مے اِس یقین کو تازہ کرے کہ یہ سب کچھ محض اللہ تعالیٰ کا فضل اور اسکی بخشش ہے۔ اور وہ جب چاہے اپنی بخشی ہوئی ہر نعمت چھین بھی سکتا ہے۔ اسلیے ہر نعمت پر اسکا شکر ادا کرے۔

یہ اسلام کا خاص تعلیمات مے سے ہے اور رسولاللہ صلی اللہ علیہ وسلم نے طرح طرح سے اسکی ترغیب و تعلیم دی ہے۔ اِس تعلیم پر عمل کرنے کا ایک نتیجہ تو یہ ہوتا ہے کہ بندہ ہر حال مے خدا سے وابستہ رہتا ہے۔ اور دوسرا فایدہ یہ ہوتا ہے کہ وہ کبھی مصیبت اور ناکامیوں سے شکست نہیں کھاتا اور رنج و غم کے تسلسل سے بھی اسکی جان نہیں گھلتی۔ اور مایوسی اور دل شکستگی اسکی عملی قوتوں کو ختم نہیں کرسکتی۔ اِس سلسلے کی رسولاللہ صلی اللہ علیہ وسلم کی چند حدیثیں ذیل مے پڑھیے:

۱. حضرت صہیب رضی اللہ عنہ نے روایت کی ہے کہ رسولاللہ صلی اللہ علیہ وسلم نے ارشاد فرمایا: "بندہ مومن کا معاملہ بھی عجیب ہے اسکے ہر معاملے اور ہر حال مے اسکیلیے خیر ہی خیر ہے۔ اگر اسکو خوشی اور راحت و آرام پہنچے تو وہ اپنے رب کا شکر ادا کرتا ہے۔ اور یہ اسکیلیے خیر ہی خیر

